బాల్యం కుంగుబాటు

- తిరస్కృతిని తట్టుకోలేక ఆత్మహత్యల వైపు పిల్లలు
- తల్లిదండ్రుల అతిగారాబమూ ఓ కారణం
- వారి దగ్గర మరణాల గురించి మాట్లాడొద్దు
- కుటుంబ తగాదాలు తెలియకుండా జాగ్రత్తపడాలి
- టెక్నాలజీ పెరుగుతున్నకొద్దీ మారుతున్న మనస్తత్వాలు
- చిన్న కారణాలకే ప్రాణాలు గాల్లోకి..

మధ్య పేజీల్లో..



ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



మహబూబ్‌నగర్

గురువారం 24, ఆగస్టు 2017, పేజీలు 20

సామర్థ్యాల పెంపునకు
ఆర్..ఆర్..ఆర్..

రీడింగ్ | రైటింగ్ | రిజనింగ్

- ప్రభుత్వ పాఠశాలల్లో అమలు
- వెనుకపడ్డ విద్యార్థుల మెరుగు కోసం నిర్వహణ
- కలెక్టర్ రొనాల్డ్ రోస్ ఆకస్మిక తనిఖీలు
- మంచి ఫలితాలు వస్తున్నాయంటున్న అధికారులు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు విద్యాశాఖ కార్యాచరణ చేపట్టింది. త్రీ ఆర్స్(రీడింగ్, రైటింగ్, రిజనింగ్) మెరుగుపరిచేందుకు 60 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించింది. తరగతిలో వెనుకబడ్డ విద్యార్థులకు వీటిని నేర్పించనున్నారు. ఈ నెల 1 నుంచి ప్రారంభమైన ఈ ప్రోగ్రాం 60 రోజుల పాటు(పని దినాలల్లో) కొనసాగనుంది. దీనిని పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టిన కలెక్టర్ రొనాల్డ్‌రోస్ మంగళవారం మిడ్జిల్ కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

– మహబూబ్‌నగర్ విద్యావిభాగం





3

పశుసంపద తరలింపుపై.. నిఘా

- జిల్లా అంతటా పోలీసుల తనిఖీలు
- పలుచోట్ల చెక్‌పోస్ట్‌ల ఏర్పాటు
- పత్రాలు లేకుంటే కేసులు నమోదు చేయండి
- ఇన్‌చార్జి ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్



పశు సంపద తరలింపుపై పోలీస్ శాఖ అప్రమత్తమైంది. ఎక్కడికక్కడ కట్టడి చేసేందుకు తనిఖీలు నిర్వహిస్తోంది. ప్రతి సర్కిల్ పరిధిలో ఓ చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేస్తోంది. సాయుధ బలగాలతో పెట్రోలింగ్ నిర్వహిస్తోంది. జిల్లాల్లోకి రాకపోకలు సాగించే మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ల వద్ద వాహనాల్లో సోదాలు చేస్తోంది. జాతీయ రహదారిపైనా విస్తృతంగా తనిఖీలు చేపడుతోంది.

– మహబూబ్‌నగర్

3



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఉమా! ఐ యామ్ సారీ!!

- సూసైడ్ నోట్‌లో భార్యకు క్షమాపణలు
- పెళ్లయ్యాక తల్లిదండ్రుల విలువ తెలిసిందని ఆవేదన
- మరో యువతితో కలిసి బలవన్మరణం
- నాగర్‌కర్నూల్ జిల్లా తూడుకుర్తిలో విషాదం

20



చెట్టుకు ఉరేసుకున్న శృతి, నాగరాజు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

కృష్ణానీరు పాలమూరు జన్మహక్కు

- జిల్లాల మధ్య నీటి తగవుకు కుట్ర
- జూరాల బ్యాక్‌వాటర్‌తోనే నారాయణపేట అభివృద్ధి
- టీజేఏసీ చైర్మX రాజేందర్‌రెడ్డి



పాలమూరు : కృష్ణానది నీరు పాలమూరు జిల్లా జన్మహక్కు అని టీజేఏసీ చైర్మX జి.రాజేందర్‌రెడ్డి అంటున్నారు. జూరాల బ్యాక్ వాటర్‌తో పేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టి పూర్తి చేయడంతోనే అవశేష మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని రిటైర్డ్ ఇంజనీర్లు నెత్తినోరు మొత్తుకుని చెబుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రధానంగా సాగునీటి విషయంలో జిల్లాకయ్యే అన్యాయాన్ని సహించి ఊరుకుంటే భవిష్యతX తరం క్షమించదంటున్నారు. ఈ విషయంలో టీజేఏసీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఉద్యమం చేస్తున్న రాజేందర్‌రెడ్డితో ఈ వారం ప్రత్యేక ఇంటర్వ్యూ..

జలవనరులు, మహబూబ్‌నగర్ జిల్లా భవిష్యత్-కార్యాచరణపై నిర్వహించిన సదస్సుపై మీ ఉద్దేశం ఏమిటి..?

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి సమస్య పరిష్కారం, అభివృద్ధి చెందాలంటే ఏజ చేయాలనే విషయంపై ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలకు అవగాహన కల్పించి, ఏకతాటిపైకి వచ్చి ఉద్యమం చేయాలనే ఉద్దేశంతో ఈ సదస్సు ఏర్పాటు చేశాం. వరదనీటిని జూరాల నుంచి ప్రతిరోజు రెండు టీఎంసీల చొప్పున 30 రోజుల పాటు 60 టీఎంసీల వరకు వాడుకోవచ్చు. దానికోసం ప్రణాళిక చూపించినప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదు.

ప్రజలకు ప్రభుత్వం మేలు చేయదా..?

అసలు ప్రభుత్వానికి ప్రజలకు మేలు చేయాలని లేదు. ఒక వేళ ఉంటే ఇంతమంది సాగునీటి విషయంలో గగ్గోలు పెడుతుంటే ఎందుకు పట్టించుకోదు. అనుభవజ్ఞులు, రిటైర్డ్ ఇంజనీర్లు ఎంతో మంది వెనుకబడిన పాలమూరు జిల్లాలో సాగునీటి అమలు తీరు గురించి చెప్పిన మాటలను ఎందుకు పట్టించుకోవడం లేదు. అవశేష మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి కోసం జూరాల బ్యాక్ వాటర్ ద్వారా నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టి పూర్తి చేయడంతోనే సాధ్యమవుతుందనే విషయాన్ని ఎలా చెప్పాలో తెలియడం లేదు. ప్రజలను భాగస్వామ్యం చేయకుండా అభివృద్ధి సాధ్యం కాదు. ఇక్కడ ఉండే ప్రజలకు అన్యాయం చేసే జీఓ నెం.159 పూర్తిగా మోసపూరితమైంది.

రౌండ్‌టేబుల్ సమావేశం ఎందుకోసం పెట్టారు..?

పాలమూరు ప్రజల ఆవేదన అర్థం చేసుకోండి. కృష్ణాజలాల పంపకంలో పాలమూరుకే ప్రాధాన్యమివ్వాలి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు న్యాయంగా సాగునీటిని సాధించేందుకు ఐక్యంగా ఉద్యమిద్దామని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేసినవి. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్ఎల్ఐ)రెండుగా విభజించి అమలు చేయాలి. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను తక్షణమే పూర్తిచేయాలి. నిర్వాసితులకు భూమికి భూమి, ఇంటికో ఉద్యోగం కల్పించిన తర్వాతనే ప్రాజెక్టు పనులు చేపడుతామని చెప్పిన కేసీఆర్ మాట నిలబెట్టుకోవాలి. పీఆర్ఎల్ఐ పథకాన్ని డిండిగా మార్చిన దుస్థితిని అడ్డుకుని పాలమూరు ద్వారా నల్లగొండకు నీరు తరలించడాన్ని అడ్డుకుందామని.. తెలంగాణకు నీటి కేటాయింపు ఉన్న కృష్ణానది నీటిలో మహబూబ్‌నగర్-రంగారెడ్డి జిల్లాలకు న్యాయమైన నీటి వాటా సాధించేందుకు ఐక్య ఉద్యమ ప్రణాళికను ప్రకటించాం. ప్రస్తుతం అందరం విడివిడిగా పోరాటం చేస్తున్నాం.


ప్రజలను రెచ్చగొట్టేందుకే సమావేశాలు పెడుతున్నారని కొందరు విమర్శలు చేస్తున్నారు కదా.. దీనిపై ఏమంటారు..?


ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసేటప్పుడు మేం ఏం చేసినా మంచిదే. ఇప్పుడు చేసేది మాత్రం ప్రజలను రెచ్చగొట్టడమా. ఇదేక్కడి న్యాయం. ప్రభుత్వం ప్రజల వద్దకు వచ్చి పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయి. ఉమ్మడి పాలమూరు జిల్లా వెనుకబడిన, కరువు జిల్లాగా చెప్పుకునేందుకే పనికొస్తోంది. కేసీఆర్‌ను నెత్తిమీద పెట్టుకుని సీఎంను చేసిందే టీజేఏసే అని అందరు మమ్ములను నిలదీస్తున్నారు. జిల్లా ప్రజలను కేసీఆర్ మోసం చేస్తున్నారు.

నారాయణపేట ప్రాంత అభివృద్ధికి శాశ్వత పరిష్కారమేమిటి..?

నారాయణపేట ప్రాంత అభివృద్ధి కోసం అక్కడి ప్రజలు ఐక్యంగా జీఓ నెంబర్ 69 అమలు చేయాలని పోరాటం చేస్తున్నారు. దాంతో పాటు జూరాల బ్యాక్ వాటర్ నుంచే పీఆర్ఎల్ఐ ఫేజ్-1 చేపట్టి పూర్తి చేయడంతోనే నారాయణపేట నుంచి వికారాబాద్, పరిగి, కందుకూరు వరకు సాగునీరు అందే అవకాశం ఉంది.

కొండల రాయుడు..






- ఎత్తైన కొండల్లో వెలిసిన ఘట్టు చెన్నకేశవస్వామి
- ఆలయానికి 500 వందల ఏళ్ల చరిత్ర
- కోరికలు తీర్చే దేవుడని భక్తుల నమ్మకం

వందేళ్లుగా మా కుటుంబ సభ్యులే..



దాదాపు వంద ఏళ్లకు పైగా మా కుటుంబ సభ్యులమే ఇక్కడ పూజలు చేస్తున్నాం. మా తాతల నుంచి మా వరకు స్వామి వారి అనుగ్రహంతో ఎంతో మేలు చేకూరుతుంది. స్వామి వారికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాం. పూరాతన దేవాలయం మా గ్రామాల సమీపంలో ఉండడం విశేషంగా భావిస్తున్నాం. ఆలయ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తుంది.

● వెంకటేశ్వరాచార్యులు, పూజారి



గండీడ్ : కోరిన కోరికలు తీర్చే దేవుడిగా, భక్తుల ఇలవేల్పుగా ఈ ప్రాంత వాసులతో పాటు ఇతర రాష్ట్రాల ప్రజలకు ఆరాధ్య దైవంగా ఘట్టు చెన్నకేశవస్వామి వెలుగొందుతున్నారు. స్వామివారి ఆలయానికి సుమారు ఐదొందల ఏళ్ళ చరిత్ర కలిగి ఉందని పూర్వీకులు చెపుతుంటారు. గండీడ్ మండలంలోని గోవిందుపల్లి సమీపంలో గల ఎత్తైన కొండల్లో పెద్దపెద్ద రాళ్ల కింద ఈ ఆలయం వెలిసింది. ఈ ఆలయానికి ప్రతి శనివారం భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు.

● పూర్వం గోవిందుపల్లి గుట్టల్లో రాజులు పరిపాలనా స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. అక్కడ రాజుల కోటలు, దేవాలయాలు, గేదెలు, ఏనుగులను బందించడానికి గాదెలు, నీరు నిల్వ ఉంచడానికి గుండాలు వంటివి ఏర్పాటు చేసుకున్నారు. అప్పట్లో రాజుల వద్ద ఉన్న బుుషులు, పండితులు అక్కడ తపస్సు చేసేవారు. అలా ఒక సమయంలో వారి తపస్సుకు మెచ్చి చెన్నకేశవస్వామి స్వయంగా దర్శనం ఇవ్వడానికి వచ్చాడు. ఆయన వచ్చిన సమయంలో సామాన్య మానవులు చూశారని, దీంతో కన్పించకుండా రాళ్లలోకి వెళ్లిపోయారని పెద్దలు చెప్తుంటారు. అక్కడ ఆయన ప్రతిరూపంగా గుండ్ల కింద ప్రతిమ ఉండడం వల్ల దేవాలయం నిర్మించాలని రాళ్లను తొలగించి దర్శించుకోవడానికి ద్వారంగా చేశారు. దీంతో అక్కడికి స్వయంగా స్వామి వారు వచ్చారని ప్రజల నమ్మకంతో ఆయన దర్శనం కోసం కొండ పైవరకు వందలాది మెట్లను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి అభివృద్ధి చెందుతోంది.



కొండపై వెలిసిన కోనేరు

● పెద్ద కొండ, ఆ కొండపై పెద్దగుండు. ఆ గుండుపైన కోనేరు. సుమారు 10 ఫీట్ల లోతులో ఉంటుంది. అది ఎంతటి ఎండకాలమైనా ఎండిపోదు. ఇది స్వామి వారి మహిమే అని భక్తులు చెప్తుంటారు.

● చెన్నకేశవస్వామి కొండల్లో వెలిసినప్పుడు తన వెంట ఆంజనేయుడిని తీసుకువచ్చాడని పూర్వీకులు చెప్తుంటారు. సమీప గ్రామాల్లో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠలు చేసినప్పుడు ఇక్కడి నుంచే ఆదారంలా మట్టి, పూజాసామగ్రి తీసుకువెళ్లి ప్రతిష్ఠిస్తారు.

● ప్రతి శనివారం ఇక్కడకు భక్తులు అధికంగా వచ్చి వెళ్తుంటారు. శ్రావణమాసంలోనూ ప్రత్యేక పూజలు కొనసాగుతాయి. చివరి శనివారం అభిషేకాలు, పాదపూజ, ఉద్దాలు, అన్నాదానం, రథోత్సవం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పరిసర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు.



కొండపైకి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన మెట్లు

నమ్మిన వారికి మాణికేశ్వరి మాత ఆశీస్సులు

ఆధ్యాత్మికం

కోయిలకొండ రూరల్ : మాత మాణికేశ్వరి అమ్మవారిని నమ్మిన వారికి ఆమె ఆశీస్సులు తప్పక ఉంటాయని ఆలయ ధర్మకర్త సాంబశివుడు అంటున్నారు. ఆలయ విశేషాలు ఆయన మాటల్లోనే.. కోయిలకొండ మండల కేంద్రానికి రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న ఉప్పుగుట్టపై నిర్మించిన మాత మాణికేశ్వరి ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది. యానగుందెలోని మాత ఆలయానికి భక్తులు వెళ్లడంతో పాటు కొంత మంది ఇక్కడికి వచ్చి శివలింగాన్ని దర్శించుకుంటారు. ప్రతి గురుపౌర్ణమి రోజు ఈ ఆలయంలో అమ్మవారి పాదాభిషేకం, ఆంజనేయస్వామి పూజలు, గాయత్రి యజ్ఞం వంటి కార్యక్రమాలు చేపడుతారు. మండలం నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తుంటారు. ఆలయం చుట్టూ పచ్చని చెట్లతో ఆహ్లాదకరంగా ఉంటుంది. మాతా మాణికేశ్వరి ముఖ్య ఉద్దేశం జీవహింస చేయొద్దు. దీన్ని ఆమె భక్తులు తప్పకుండా పాటిస్తారు. ప్రతి రోజు మాత మాణికేశ్వరి మాతను దర్శించుకున్న వారికి మంచే జరుగుతుందని భక్తుల నమ్మకం. మాతా మాణికేశ్వరి ఆలయ నిర్మాణం కోసం మేం ట్రస్టును ఏర్పాటు చేసుకున్నాం. మాతో పాటు దాతల సహకారంతో అమ్మవారి ఆలయాన్ని నిర్మించాం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు నుంచి కూడా నిధులు వచ్చాయి.



మాతా మాణికేశ్వరి ఆలయం



సాంబశివుడు



ఆలయంలో ఉన్న శివలింగం

ఆర్టీసీ కార్మికులకు హై మైలేజీ అవార్డు

- హైదరాబాద్ బస్ భవన్‌లో అందుకున్న ఉద్యోగులు
- హర్షం వ్యక్తం చేసిన టీఎంయూ నేతలు

మహబూబ్‌నగర్ టౌన్: మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న కార్మికులకు హై మైలేజీ అవార్డులు వచ్చాయి. గ్యారేజీ సెక్షన్ లో పని చేస్తున్న ఆంజనేయులు, వెంకటయ్య యాదవ్, రాఘవేందర్, అహ్మద్‌అలీ, ఎం.కృష్ణ, ఎం.వీ.నర్సప్ప ఈ అవార్డులను పొందారు. హైదరాబాద్‌లోని బస్ భవన్ లో బుధవారం వాటిని స్వీకరించారు. సంస్థ చైర్మన్ సోమవరపు సత్యనారాయణ, ఎండీ రమణారావు అవార్డులు, ప్రశంసాపత్రాలను కార్మికులకు అందించారు. అవార్డు రావడం పట్ల టీఎంయూ నేతలు హర్షం వ్యక్తం చేశారు. కార్మికులు సంస్థ అభివృద్ధికి కృషి చేసి మరిన్ని అవార్డులు పొందాలని నేతలు జీఎల్.గౌడ్, రవిందర్‌రెడ్డి, డీఎస్.చారి, కొండన్న, బసప్ప, భానుప్రకాష్‌రెడ్డితో పాటు పలువురు కోరారు.



ఆర్టీసీ ఎండీ రమణారావు, చైర్మన్ సత్యనారాయణ నుంచి అవార్డులు అందుకున్న డిపో కార్మికులు


నవాబ్‌పేట మండలం పోమాల్‌లో త్రీ ఆర్స్‌ను పరిశీలిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి(పాత చిత్రం)


మహబూబ్‌నగర్‌లోని రాంనగర్ పాఠశాలలో త్రీఆర్స్‌లో భాగంగా రాస్తున్న విద్యార్థులు

సామర్థ్యాల పెంపునకు త్రీ ఆర్స్

- ప్రభుత్వ పాఠశాలల్లో అమలు
- వెనుకపడ్డ విద్యార్థుల మెరుగు కోసం నిర్వహణ
- కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు
- మంచి ఫలితాలు వస్తున్నాయంటున్న అధికారులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లాలోని 1,387 ప్రభుత్వ పాఠశాలల్లో 1,80,392 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. వారి అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించారు. బేస్‌లైన్ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా వెనుకబడ్డ విద్యార్థులకు త్రీ ఆర్స్(రీడింగ్, రైటింగ్, రిజనింగ్) ద్వారా సామర్థ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సబ్జెక్టుల ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల సమయంలో ఉదయం, మధ్యాహ్నం తరగతులు యాధావిధిగా నిర్వహిస్తూనే, వెనుకబడ్డ విద్యార్థులకు మధ్యాహ్నం చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు (కూడిక, గుణాకారం, తీసివేత, భాగాహారం) నేర్పించాలని సూచించారు. విద్యార్థులను గ్రూపులుగా విభజించి, రోజూ 6, 7, 8 పీరియడ్‌లలో తెలుగు, ఆంగ్లం, గణితం తరగతులు నిర్వహించి తద్వారా సామర్థ్యాలు పెంపొందేలా చూస్తున్నారు. ఇందులో పదో తరగతి విద్యార్థులకు మాత్రం మినహాయింపు ఇచ్చారు.

ఎప్పటికప్పుడు పర్యవేక్షణ

జిల్లాలోని 26 మండలాల్లో త్రి ఆర్స్ పకడ్బందీగా అమలు చేసేందుకు జిల్లా, మండల స్థాయి అధికారులు పాఠశాలలను పర్యవేక్షిస్తున్నారు. మండల స్థాయిలో ఎంఈఓ, పాఠశాలల్లో హెడ్మాస్టర్స్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు విద్యార్థులు ఏ మేర నేర్చుకున్నారో తెలుసుకునేందుకు ప్రతి పది రోజులకు ఒకసారి పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్షా ఫలితాలను ఎంఈఓ, డీఈఓలకు పంపిస్తున్నారు.

మంచి ఫలితాలు వస్తున్నాయి



కలెక్టర్, డీఈఓల ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో త్రీ ఆర్స్ కొనసాగుతుంది. పది రోజులకు ఒకసారి నిర్వహించే పరీక్షల్లో మంచి ఫలితాలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పాఠశాలలను తనిఖీ చేస్తున్నారు.

– హేమచంద్రుడు,ఏఎంఓ

త్రీఆర్స్ పకడ్బందీగా అమలు



త్రీ ఆర్స్ జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే ఎంఈఓలు, క్లస్టర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు పూర్తి బాధ్యతలు తీసుకోవాలని సూచించాం. 60 రోజులకు సంబంధించి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రారంభమయ్యాయి. మంచి ఫలితాలు రాబట్టేలా చర్యలు చేపడుతున్నాం.

– ఎం.సోమిరెడ్డి, డీఈఓ

జానంపేట పీహెచ్‌సీ తనిఖీ

- వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ రొనాల్డ్‌రోస్
- పాత భవనం పరిశీలన
- ప్రహరీ నిర్మించాలని ఆదేశం


పీహెచ్‌సీ వద్ద వైద్యురాలితో మాట్లాడుతున్న కలెక్టర్

మూసాపేట: జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతన భవనంలో కొనసాగుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్యులు, రోగులతో మాట్లాడారు. శస్త్ర చికిత్సలు, సేవల గురించి వైద్యాధికారిణి ఝాన్సీరాణి కలెక్టర్‌కు వివరించారు. సేవల పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాత ఆస్పత్రి భవనాన్ని చూశారు. ఉపయోగకరంగా ఉందా? అని ఆరా తీశారు. దానిని అభివృద్ధి చేస్తే బాగుంటుందని, అందుకు అంచనాలు రూపొందించాలని ఈఈని ఆదేశించారు. ఆస్పత్రికి రెండు వైపులా ప్రహరీని నిర్మించాలని సూచించారు. ప్రాంగణంలో మొక్కలు నాటడంతో పాటు సుందరంగా తీర్చిదిద్దడానికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ఉన్నారు.

పశుసంపద తరలింపుపై.. నిఘా

- జిల్లా అంతటా పోలీసుల తనిఖీలు
- పలుచోట్ల చెక్‌పోస్టుల ఏర్పాటు
- పత్రాలు లేకుంటే కేసులు నమోదు చేయండి: ఇన్‌చార్జి ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్


పాలమూరు శివారులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్

మహబూబ్‌నగర్: పశువుల తరలింపులపై పోలీసు శాఖ నిఘా పెంచింది. తనిఖీలు ముమ్మరం చేసింది. వినాయక చవితి, బక్రీద్‌ల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు నిఘాను ఏర్పాటు చేస్తున్నారు. ఎవరైనా రవాణా చేస్తే ఎక్కడికి తీసుకువెళ్తున్నారో గ్రామ పంచాయతీలు ధ్రువీకరించిన పత్రాలను వెంట తెచ్చుకోవాలని, లేదంటే కేసులు నమోదు చేస్తామని పోలీస్‌శాఖ చెబుతోంది. పశువులను కబేళాలకు తరలించకుండా చర్యలు చేపడుతున్నారు. వాటిని కొనుగోలు చేసే పెద్ద కటికెలతోనూ సమావేశాలు నిర్వహిస్తూ, తగిన సూచనలు చేస్తున్నారు. ఎక్కడైనా పశువులను తరలిస్తున్నారన్న సమాచారం ఉంటే నేరుగా అడ్డుకోవడం కన్నా, తమకు సమాచారం అందిస్తే ఘటన స్థలాన్ని చేరుకుని చర్యలు తీసుకుంటామని శాఖ యువకులకు పిలుపునిస్తోంది. ఈ క్రమంలో యువకులు, స్వచ్ఛంద సంస్థలతోనూ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. యువత, ఇతరులు నేరుగా అడ్డుకోవడం వల్ల అనవసర గొడవలకు అవకాశం ఇచ్చినట్లవుతుందని, తమకు సమాచారం ఇస్తే శాంతిభద్రతల సమస్యలు తలెత్తవని శాఖ భావిస్తోంది. ఇందుకు సంబంధించి జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్ అన్ని పోలీస్‌స్టేషన్ల అధికారులను అప్రమత్తం చేసి, తగిన ఆదేశాలు జారీ చేశారు. పత్రాలు లేకుండా ఆవులను తరలిస్తే కేసులు నమోదు చేయాలని చెప్పారు.

కరువు నేపథ్యంలో

కరువు కారణంగా పశువుల దొంగతనాలు పెరిగే అవకాశం ఉంటుంది. జిల్లాలో గతంలో కూడా పశువుల దొంగతనాలు పెద్ద ఎత్తున జరిగాయి. వాటిని కట్టడి చేయాలన్న ఉద్దేశంతో పోలీసశాఖ తనిఖీలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తనిఖీల వల్ల దొంగలు భయపడే అవకాశం ఉంటుంది.

దాహం.. దాహం

- చంద్రియానాయక్ తండాలో తాగునీటి గోస
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

గండీడ్ : మండలంలోని సంచర్ల పంచాయతీ పరిధిలో గల చంద్రియానాయక్ తండాలో ఎన్నో నెలల నుంచి బిందెడు నీటి కోసం గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి కోసం పడరాని పాట్లు పడుతున్నా స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని తండా వాసులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో మాత్రం మీ తండాకు అది చేస్తాం.. ఇది చేస్తాం అని హామీలు ఇచ్చారని, తీరా అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా మా తండావైపు కన్నెత్తి చూడలేదని గిరిజనులు విమర్శిస్తున్నారు. నీటి కోసం ఎన్నోమార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోయింది. తామంటే అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎందుకు చిన్నచూపని గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. తండాల్లో పేరుకు మాత్రం వాటర్‌ట్యాంకులు, సోలార్ ప్లాంట్లను నిర్మించారని, అవి ఏనాడూ ఉపయోగంలోకి రాలేదని ఆరోపిస్తున్నారు. తండాలో ఉన్న ఒకే ఒక్క బోరును కూడా మరమ్మతు చేయకపోవడంతో అధికారులకు, పాలకులకు తమ తండాపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతోందంటున్నారు. బిందెడు నీటి వ్యవసాయ బోర్లను ఆశ్రయించాల్సి వస్తోందని, అక్కడ యజమానులు పట్టనివ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వెంటనే అధికారులు స్పందించి తండాల్లో నీటి సమస్య పరిష్కరించాలని గిరిజనులు కోరుతున్నారు.


నిరుపయోగంగా ఉన్న వాటర్‌ట్యాంకు

మమ్మల్ని ఆమడ దూరంలో ఉంచారు..



గిరిజనులంటేనే అధికారులకు, ప్రజాప్రతినిధులకు అలుసత్వం. అందుకే మమ్మల్ని ఆమడ దూరంలో ఉంచుతున్నారు. ఎన్నో మార్లు నీళ్ల సమస్యపై సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. గిరిజనులపై వివక్ష చూపుతున్నారు.

• సోమ్లానాయక్, తండావాసి

మా సమస్యలు ఎవరికీ పట్టవు..



సంవత్సరాలు గడుస్తున్నా తండాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. అడిగేనాథుడే లేడు. ఎన్నికల సమయంలో అయితే ఓట్ల కోసం తండాలు గుర్తుంటాయి. గద్దెనెక్కిన వెంటనే మర్చిపోతారు. అలాంటి వారికి బుద్ధి చెప్పాలి.

• బాలునాయక్, తండా యువకుడు

సర్పంచ్ ఒక్కరోజు కూడా రాలేదు..



సర్పంచ్ గా ఎన్నికైనప్పటి నుంచి మా తండాకు ఏ ఒక్కరోజు కూడా వచ్చి పోయిన పాపాన పోలేదు. ఇక సమస్యలను ఎలా పట్టించుకుంటారు. గిరిజన సర్పంచ్ అభివృద్ధి చేస్తారనుకుంటే తండాలను ఆమడ దూరంలో ఉంచారు.

• హిర్యానాయక్, తండావాసి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

టీకాల కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తాం

• వైద్యాధికారి జ్యోత్స్నారాణి



గండీడ్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి మహ్మదాబాద్ పీహెచ్ సీ పరిధిలో ఉన్న పిల్లలందరికీ వేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డాక్టర్ జ్యోత్స్నారాణి అంటున్నారు. ఆమె స్థానికంగా 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు..

మీ పీహెచ్‌సీ పరిధిలో ఎంత మంది పిల్లలను గుర్తించారు..?

10,914 మంది పిల్లలు ఉన్నారు. వీరిలో ఆరు రోజులుగా సుమారు 3,500ల మంది పిల్లలకు టీకాలు వేశాం.

ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారు..?

నలుగురు సూపర్‌వైజర్లు, 1 పీహెచ్ఎన్ , 10 మంది చొప్పున ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పని చేస్తున్నారు.

రోగులకు సకాలంలో చికిత్సలు చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి కదా..?

ప్రతినిత్యం ఆస్పత్రికి వచ్చే రోగులకు చికిత్సలు అందిస్తూ అత్యవసర సమయాల్లో శిబిరం ఏర్పాటు చేసి కూడా చికిత్సలు నిర్వహిస్తున్నాం.

పలువురు సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించడం లేదనే ఆరోపణలపై..?

సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అలాంటి వారు తమ దృష్టికి వస్తే వారికి మెమోలు జారీ చేస్తాం.

గండీడ్ మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	9949995465
తహసీల్దార్	9100901419
ఎంఈఓ	9490501256
ఎస్ఐ	9440627266
వ్యవసాయ అధికారి	7288894664
ఏపీఎం	9177303893
ఏపీఓ	7095505237
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8886332085
ఎఫ్ఎస్ఓ	9490019169

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుత్ ఏఈ	9440813890
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660171
ఆర్అండ్ బీ ఏఈ	9440819260
ఐబీ ఏఈ	9701375933
ఏపీఎం	8790990653


సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

బీజేపీలోకి బలవంతంగా తీసుకెళ్లారు : టీఆర్ఎస్

మహబూబ్‌నగర్ రూరల్ : మండలంలోని జమిస్తాపూర్ టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడితో పాటు పలువురు కార్యకర్తలను కొందరు బలవంతంగా బీజేపీలోకి తీసుకెళ్లారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలోనే ఏ గ్రామంలో లేని అభివృద్ధి పనులు జమిస్తాపూర్‌లో ఎమ్మెల్యే చేయించారన్నారు. సమావేశంలో రవీందర్‌రెడ్డి, మొగులయ్యగౌడ్, బాలగౌడ్, నర్సింహులుయాదవ్ జి.రాఘవేందర్‌యాదవ్, సతీష్‌గౌడ్, నరేందర్‌గౌడ్, బంటు రాజు తదితరులున్నారు.

విద్యార్థులకు పలకల పంపిణీ

హన్వాడ : మండలంలోని ఎనమిద్ తండా, దయ్యాలమర్రి తండా, సూర్యానాయక్, పెద్దపలుగు తండాల్లో బుధవారం సత్యసాయి సేవా సమితి వారు ఉచితంగా ఇచ్చిన పలకలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎంఈఓ రాజునాయక్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు అశ్విని చంద్రశేఖర్, మదన్ మోహన్ , ఉపాధ్యాయులు రెహనాపర్వీన్ , అశోక్‌రెడ్డి, నాగేంద్రమ్మ, నాగేశ్వర్‌రావు, రమాదేవితో పాటు పలువురు పాల్గొని మాట్లాడారు. సత్యసాయి సేవా సమితి వారు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, అందులో విద్యాభివృద్ధికి సేవ చేయడం ఎంతో మేలు చేకూరిందన్నారు.

'సమస్యలను పరిష్కరించాలి'

మహబూబ్‌నగర్ రూరల్ : జిల్లాలో మండల స్థాయిలో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్స్, అకౌంటెంట్స్, అటెండర్స్ సమస్యలను పరిష్కరించాలని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మండల స్థాయి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ ఫారుఖ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు బతుకమ్మలతో ర్యాలీ, మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫారుఖ్ మాట్లాడుతూ 12సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం వేతనాలు పెంచుతుందని ఉద్యమంలో కీలకపాత్ర పోషించామన్నారు. అయినా ప్రభుత్వం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మా సేవలను గుర్తించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సభ్యులు వరలక్ష్మి, కవిత, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

'శాంతియుతంగా పండుగలు నిర్వహించుకోవాలి'

షేక్‌పల్లి (హన్వాడ) : వినాయక చవితి పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఏఎస్సై రమేష్ పట్వారి సూచించారు. మండలంలోని షేక్‌పల్లి, గొండ్యాల గ్రామాల్లో బుధవారం శాంతి సమావేశాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేసే వినాయకుల వివరాలను ముందుగా పోలీస్‌స్టేషన్ లో సమాచారం ఇవ్వాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, శ్రీనివాసులు, రాఘవులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


షేక్‌పల్లిలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఏఎస్సై

'ఎరువుల వాడకంపై అవగాహన ఉండాలి'


రైతుకు బైక్‌ను అందిస్తున్న నాయకులు

గండీడ్ : రైతులు ఎరువుల వాడకంపై అవగాహన పెంపొందించుకోవాలని ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ బాబు అన్నారు. స్థానిక శ్రీలక్ష్మి ఫర్టిలైజర్ ఏజెన్సీ డీలర్ డి.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ రైతులు కోరమాండల్ ఎరువుల వాడకంపై అవగాహన పెంపొందించుకొని సమయానుకూలంలో వాడినట్లైతే పంటల దిగుబడి అధికంగా వస్తుందన్నారు. గత రబీ సీజన్ లో కోరమాండల్ ఎరువులు కొన్న రైతులకు కూపన్లు అందించగా, గండీడ్‌కు చెందిన వేపూర్ వెంకటయ్యకు రూ.60వేల విలువ గల బైక్‌ను, మరో ఇద్దరు రైతులు కరుణాకర్‌రెడ్డి, వెంకటయ్యలకు రూ.10వేల విలువ గల సెల్‌ఫోన్ లను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్యగౌడ్, ఎంపీటీసీ జనార్దన్ గౌడ్, జోనల్ మేనేజర్ గోవిందరాజు, మోహన్ కుమార్, రవి, సుదర్శన్ రావు, బాలయ్య, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి'


హన్వాడలో తహసీల్దార్‌కు సెలవుపత్రాన్ని ఇస్తున్న ఉద్యోగులు

గండీడ్ : పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్ సీపీఎస్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, పీఆర్‌టీయూ నాయకుడు అనంతయ్యగుప్త అన్నారు. మండలంలోని వెన్నచెడ్ పాఠశాలలో సెప్టెంబర్ 1 సామూహిక సెలవు ప్రకటించాలని ఉపాధ్యాయులు బుధవారం సెలవుపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణయ్యగౌడ్, లక్ష్మయ్య, రామకృష్ణ, గోపీనాథ్ పాల్గొన్నారు.

హన్వాడ : సీపీఎస్ విధానం రద్దయ్యేవరకు ఉద్యమిస్తామని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బాలస్వామి అన్నారు. సెప్టెంబర్ 1న సెలవు ఇవ్వాలని ఉద్యోగులు స్థానిక ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంఈఓలకు బుధవారం వేర్వేరుగా వినతిపత్రాలను అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోవర్ధన్ , చంద్రశేఖర్, రవికుమార్ పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhrajyothy

మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

హన్వాడ	94411 66082
మహబూబ్‌నగర్ రూరల్	81067 53804
గండీడ్	96407 05466

నేడు డయల్ యువర్ ఆర్ఎం

మహబూబ్‌నగర్ టౌన్: డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు మహబూబ్‌నగర్ ఆర్టీసీ రీజియన్ మేనేజర్ సి.వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12ల నుంచి 3గంటలకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు 9959226293ని సంప్రదించాలని కోరారు.



మహబూబ్‌నగర్

తిరుమల	ఫిదా
బాలాజీ	లై
వెంకటాద్రి	ఫిదా
వెంకటేశ్వర గోల్డ్	నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	ఆనందోబ్రహ్మ
మహేశ్వరి	ప్రతిక్షణం
శ్రీకృష్ణ	టాయ్‌లెట్

పాలమూరు శబరిమల..

- పద్మావతికాలనీలోని అయ్యప్పకొండపై వెలిసిన స్వామివారు
- కార్తీకమాసంలో భక్తుల సందడి
- ప్రతి బుధవారం ప్రత్యేక పూజలు
- ఏటా డిసెంబర్ 25న మహాపడి పూజ



అయ్యప్ప దేవాలయం

మహబూబ్‌నగర్ న్యూటౌన్: పాలమూరు శబరిమలగా పద్మావతికాలనీలోని అయ్యప్పకొండ విరజిల్లుతోంది. స్వామియే శరణం... అయ్యప్ప. హరిహరసుతనే... ఆపద్బాంధవనే శరణం అయ్యప్ప అంటూ భక్తులు అయ్యప్పస్వామిని పూజిస్తున్నారు. కార్తీకమాసం మొదలయ్యిందంటే దేవాలయం భక్తులతో కిటకిటలాడుతోంది. సుమారు 22ఏళ్లుగా నిత్య పూజలందుకుంటూనే ప్రతి బుధవారం ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు దేవదేవుడు.

● పాలమూరులో మొట్టమొదటిగా అనంతరాములు అనే భక్తుడు అయ్యప్పమాలాధారణ చేశారు. భక్తులకు శ్రీనివాస చారిస్వామి మాలాధారణ చేస్తూ శబరిమల అయ్యప్ప విశిష్టతను, మహామాల, మాలధారణ నియమ నిబంధనలను గురించి చెప్పేవారని ముత్యంగురుస్వామి చెబుతున్నారు. పట్టణంలో హిందూ సనాతన ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం నిర్మాణం చేపట్టాలని 1995లో సంకల్పించారు. దేవాలయ నిర్మాణానికి పద్మావతి కాలనీ సమీపంలో ఉన్న కొండపై స్థలం కేటాయించాలని అప్పటి కలెక్టర్‌ను కలిసి అయ్యప్ప భక్తులు విన్నవించారు. ఆ తర్వాత స్థల సేకరణ కోసం భగవంతురావు గురుస్వామి, కుమారస్వామి, ముత్యం గురుస్వామి పంబ రాజు గురుస్వామి బృందం ముమ్మర ప్రయత్నాలు చేశారు. అదే ఏడాదిలోనే అయ్యప్పకొండగా నామకరణం చేసి వినాయకస్వామి,ఆంజనేయస్వామి గుడి కట్టించి అనంతరం అయ్యప్పస్వామి విగ్రహప్రతిష్టాపన చేశారు. నాటి నుంచి దినాదినాభివృద్ధి చెందుతూ ఇప్పుడు పట్టణంలో పాలమూరు శబరిమలగా భక్తులచే పిలవబడుతూ స్వామి పూజలందుకుంటున్నారు.

● ప్రతిరోజు పూజలు



పద్మావతికాలనీ అయ్యప్ప కొండపై వెలిసిన హరిహరసుతుడు అయ్యప్ప స్వామి, కుమార స్వామి, గణపతికి ప్రతి రోజు ఉదయం నిత్యపూజలతో పాటు, ప్రతి బుధవారం అభిషేకం, గణపతి హోమం, భజనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తాం. బుధవారం భక్తులకు అధికసంఖ్యలో వస్తారు. కార్తీక మాసం ప్రారంభం నాటినుంచి సంక్రాంతి పండుగ వరకు భక్తులతో దేవాలయం రద్దీగా ఉంటుంది.

- హన్వేష్ గురుస్వామి, ఆలయ పూజారి

● ఏకశిలా పదునెట్టాంబడి

జిల్లాలో ఎక్కడ లేని విధంగా అయ్యప్పస్వామి దేవాలయం పద్మావతికాలనీ కొండపై నిర్మించారు. ఏకశిల పదునెట్టాంబడి ఒకే శిలతో స్వామివారికి 18 మెట్లు ఏర్పాటు చేశారు. అయ్యప్ప దేవాలయంతో పాటు గణపతి, కుమారస్వామి దేవాలయం, ధ్వజస్తంభం, నవగ్రహాలు, ఏర్పాటు చేసి అయ్యప్ప భక్తులకు మరోశబరిమల పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దారు. దానితో నిత్యం భక్తులతో దేవాలయం కళకళలాడుతోంది. ఇక కార్తీకమాసం ఆరంభము నుంచి సంక్రాంతి పండుగ వరకు ఈ క్షేత్రం అయ్యప్ప నామస్మరణతో మారుమోగుతోంది.

● డిసెంటర్ 25న మహాపడిపూజ

దేవాలయ నిర్మించిన నాటినుంచి పద్మావతికాలనీ అయ్యప్పకొండపై ప్రతిఏటా డిసెంబర్ 25న అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో మహాపడి పూజ నిర్వహిస్తారు. ఆ రోజు పట్టణంలోని తూర్పుకమాన్ నుంచి స్వామి వారిని ఊరేగింపుగా కలశ, పల్లకి సేవ, సాయంత్రం మహాపడి పూజ నిర్వహిస్తారు. అదే విధంగా ఏప్రిల్ 14న, సంక్రాంతి పండుగ, తదితర పర్వదినాల్లో కూడా ప్రత్యేక పూజలు పడిపూజలు నిర్వహిస్తారు. ప్రతి బుధవారం అయ్యప్పస్వామి దేవాలయం భక్తులు కిటకిటలాడుతోంది.


అయ్యప్పస్వామి మూల విరాట్



టమాట	50	క్యాప్సికమ్	48
వంకాయ	34	దొండకాయ	24
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	40	బీర్నీస్	40
బెండ	24	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	40	చామగడ్డ	40
చౌళకాయ	24	ఆలుగడ్డ	16
క్యాబేజి	24	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	30

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కోతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	04

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

విద్యుత్ అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆప్‌రేషన్ డీఈ	
మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్ఈ మహబూబ్‌నగర్	- 9440813414

హలో.. Hello Andhrajyothy ఆంధ్రజ్యోతి

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804

జడ్చర్ల-మరికల్ రోడ్డు

విస్తరణ పనులను వేగవంతం చేయండి

- మంత్రి తుమ్మలను కోరిన ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్


మంత్రి తుమ్మలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

రాజేంద్రనగర్: జాతీయరహదారిలో భాగంగా జడ్చర్ల- మరికల్ నాలుగులేన్ల రహదారి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ రోడ్లు, భవనాల వాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కోరారు. అదేవిధంగా రూ.30 కోట్లతో జిల్లాకేంద్రంలో రహదారి విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో మంత్రితో సమావేశమయ్యారు. జాతీయ రహదారుల చీఫ్ ఇంజనీర్ గణపతిరెడ్డి, ఎస్ఈ వసంత, మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. పాలమూరు నట్టణంలో రహదారును విస్తరించి ట్రాఫిక్ సమస్యను పరిష్కారించాలని కోరారు. అవసరమైన చోట జంక్షన్ ల ను ఆధునీకరించాలన్నారు. పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని కోరగా, మంత్రి తుమ్మల అధికారులకు దీనిపై ఆదేశాలు జారీచేశారు.

ఇష్టపడి చదివితే మంచి భవిష్యత్తు: డీఈఓ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతోపాటు, ఉచిత, భోజనం, దుస్తులు, పుస్తకాలు అందిస్తున్నామని వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు కష్టపడి చదవాలని డీఈఓ సోమిరెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని ఎదిర ఉన్నత పాఠశాలలో వీర్కో పెట్రో కెమికల్స్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో బాలురకు నిర్మించిన టాయిలెట్స్, బాలికలకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి డీఈఓ, డీఎఫ్ఓ గంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులకు ఎదిర ఉన్నత పాఠశాలలో వీర్కో పెట్రో కెమికల్ ప్రైవేటు లిమిటెడ్ వారు 2,45,000 రూపాయల విలు వ చేసే సైకిళ్లను పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పాఠశాల అభివృద్ధి సంస్థలు ముందుకు రావడం మంచి పరిణామమన్నారు. పీసీబీ ఏఈ రామప్ప, హెచ్ యం. జగదీశ్వ ర్‌రెడ్డి, సంస్థ ప్రతినిధి ద్వారకారెడ్డి, ఎస్ఎంసీ చైర్మెన్ గోపాల్, ఉపాధ్యాయులు దండు చెన్నప్ప, సాయిబాబా, రమణారెడ్డి, చెన్నకేశవరెడ్డి, భువనగిరి, గ్రామస్థులు విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థినికి సైకిల్‌ను పంపిణీ చేస్తున్న డీఈఓ, డీఎఫ్ఓ

మార్కెట్లోకి బజాజ్ సీటీ-100


బైక్‌ను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్న ఎంవీఐ

పాలమూరు: మార్కెట్లోకి బజాజ్ సీటీ-100 సెల్ఫ్ స్టార్ట్ బైక్‌ను బుధవారం మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి మెట్టుగడ్డలోని హరూన్ బజాజ్ షోరూంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సీటీ-100బైక్‌కు సెల్ఫ్‌స్టార్ట్ ఉండేదికాదన్నారు. వినియోగదారులకు సౌకర్యంగా ఉండేందుకు ఆధునిక పద్ధతుల్లో బజాజ్ సీటీ-100సెల్ఫ్‌స్టార్ట్‌తో మార్కెట్లోకి తీసుకురావడం సంతోషకరమన్నారు.మార్కెట్లో బ్లాక్, గోల్డ్ కలర్స్‌లో లభ్యమవుతున్నట్లు తెలిపారు. షోరూంలో ధర రూ.42,077కు అందుకోవచ్చన్నారు. హరూన్ బజాజ్ షోరూం సేల్స్ మేనేజర్ వెంకట్‌రాంరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సామాజికసేవలో మున్నూరు కాపులు

పాలమూరు: సామాజిక సేవలో మున్నూరు కాపు సంఘం భాగస్వామ్యం కావడం హర్షణీయమని ట్రస్టు బోర్డు సభ్యులు గంగా చంద్రమోహనX అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు విద్యార్థి వసతిగృహంలో విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందిస్తున్నట్లు తెలిపారు. నాయకులు మున్నూరు జైపాల్‌రెడ్డి,.వెంకట్రావు, పి.పెంటయ్య, యం.జైపాల్‌రెడ్డి, వనజవెంకటేశ్వర్లు, జ్యోతి నరసింహులు, జానకీరాములు, బుక్కస్వామి, కె.బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

తలాక్‌పై సుప్రీం నిర్ణయం మంచిదే

- ముస్లిం మహిళల్లో హర్షం
- నేటి తరానికి వరమని అభిప్రాయం





తలాక్..తలాక్..తలాక్ వెంటవెంటనే మూడుసార్లు చెబితే విడాకు లు ఇచ్చునట్లే..దీని వల్ల ఎందరో ముస్లిం మహిళల జీవితాలు, మరెందరో పిల్లల భవిష్యత్తు ప్రశార్థకంగా మారుతోంది...ట్రిపుల్ తలాక్ చాలామంది మహిళలకు ఇష్టం లేకున్న అనాదిగా వస్తున్న సాంప్రదాయాన్ని గౌరవించి భర్తనుంచి విడిపోతున్నారు.. వెం టవెంటనే తలాక్ చెప్పడం చెల్లదని దీన్ని ర ద్దుచేస్తూ భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీసుకున్న నిర్ణయంపై మ హిళల్లో హర్షం వ్యక్తమవుతోంది..ఈ నిర్ణ యాన్ని ముస్లింమహిళలు స్వాగతిస్తున్నారు..ఇది నేటితరం మహిళలకు వరంలాంటి దని అభిప్రాయపడుతున్నారు. ట్రిబుల్ తలాక్‌పై సుప్రీంతీసుకున్న నిర్ణయంపై పాలమూరు పట్టణ ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

- రాజేంద్రనగర్

ప్రతి ఒక్కరిలో మార్పు అవసరం



భార్యాభర్తల మధ్య అవగాహన ఎంతో అవసరం. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతిఒక్కరిలో మార్పురావాలి. భార్యాభర్తల విడాకుల వల్ల పిల్లల ఎదు గుదలపైనా ప్రభావం పడుతుంది. తలాక్ విధానం మంచి పద్ధతి కాదు.తలాక్‌పై సుప్రీం కోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగ తిస్తున్నా. ఆడపిల్లలు చదువుకుని సొంత నిర్ణయాలు తీసుకునే స్థాయికి రావాలి.

- ఫర్కుందా తస్‌నీం, పరిపాలన అధికారి, ఆర్డీఓ కార్యాలయం

తాగి తలాక్ అంటే ఆడపిల్లల బతుకేం కావాలి



తాగి తలాక్ తలాక్ తలాక్ అంటే ఆడపిల్లల బతుకేం కావాలి. వారి పిల్లల భవిష్యత్తు ఏం కావాలి. తలాక్‌పై సుప్రీం కోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ఏ మతం వారికైనా విడాకులనేది మంచిది కాదు. ఆవేశంలో కాకుండా ఆలోచించి తల్లిదండ్రులు నిర్ణయాలు తీసుకోవాలి. అప్పుడే మంచి జరుగుతుంది.

- ఖజాబేగం, సామాజిక సేవకురాలు

తీర్పును స్వాగతిస్తున్నా

ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం తీసుకున్న నిర్ణయం మంచిదే. దీన్ని స్వాగతిస్తున్నాం. ముస్లీం మహిళలకు ఇది శుభవార్త. ఇన్నేళ్లుగా ఎందరో మహిళలు బాధపడ్డారు. నేటి మహిళలకు ఇది రాకూడదు. సుప్రీం కోర్టు చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుంది.

- అజ్మున్నీసాబేగం, సామాజిక సేవకురకాలు

సుప్రీం తీర్పు ముస్లిం మహిళలకు వరం



తలాక్‌పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ముస్లిం మహిళలకు వరం లాంటిది. మార్పు తీసుకురావడం మంచిది. దీన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వం ఏదైనా తీసుకున్న నిర్ణయం మంచిది. మహిళలకు ఈ చట్టం పట్ల అవగాహన కల్పించాలి.

- సాజిదా సికిందర్, సామాజిక సేవకురాలు

న్యాయం అందరికి ఒకేలా ఉండాలి



చట్టం ప్రకారం స్త్రీ, పురుషులకు ఒకే విధమైన న్యాయం జరగాలి. మహిళాజాతికి మేలు చేయటానికి అవసరమైతే.. చట్టాలనే మార్చాలి. అధునిక సమాజంలో ఇంకా తలాక్..తలాక్..తలాక్.. అనడం అమానుషం. కోర్టు తీర్పును అందరు స్వాగతించాలి.

-ఇందిరాదేవి, జడ్పీటీసీ, నవాబ్‌పేట

● జిమ్మేదారి కౌనX ..

భర్త ఫోనX చేసి భార్యకు తలాక్... తలాక్... తలాక్... చెబితే ఆమె జీవితానికి జిమ్మేదారి కౌనX రహేగా. అమ్మ, నాన్న, అన్నలు, అక్క, చెల్లెలు అమెతో పాటు ఉన్న పిల్లలను ఎలా ఆదుకుంటారు. ఎన్నో కష్టాలను ఎదిరించి ఒక మహిళ తన మగ, ఆడపిల్లలను పెంచింది. కాని ఆడపిల్ల పెళ్లి చేసే సమయంలో పిల్ల తండ్రి ఎవరు, ఎక్కడ ఉన్నరని రకరకాల ప్రశ్నలు వేస్తరు. మహిళ అంత కష్టపడి పిల్లలను పెంచి పెద్దచేసినప్పటికీ సమస్య పరిష్కారం కావడంలేదు. ఇది కరెక్టు విధానం కాదు. సుప్రీంకోర్టు తీర్పు సరైందే.

- ఖుర్షీద్‌జహాన్, ఏడీఈ విద్యుత్‌శాఖ

కోర్టు తీర్పుతో ఏకీభవిస్తున్నా



ఇస్లాం మతం మహిళలను అన్యాయం చేయమని చెప్పదు. ఎవరికీ వారు తమ అవసరానికి అనుగుణంగా.. మార్చుకుని ఇదే కరెక్టని చెబుతున్నారు. ప్రస్తుతం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఏకీభవిస్తున్న. ముస్లిం మహిళలందరు తప్పక చదువుకోవాలి. చదువుతోనే సమాజాన్ని మార్చవచ్చు.

- ఇస్రతX సుల్తానా, వ్యవసాయశాఖ మహబూబ్‌నగర్

తలాక్.. తలాక్..తలాక్..అన్యాయం



పురుషుడు తన ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించేందుకు బహుభార్యత్వం పొందేందుకు తలాక్..తలాక్..తలాక్..ను ఎంచుకున్నాడు. ఖురానX లో ఈ అంశం పొందుపరచలేదని ముస్లింలే చెబుతున్నారు. కొందరు పురుషాధిపత్యంతో బలవంతంగా మహిళలపై రుద్దుతున్న ఆయుధం. అందరికీ ఒకేచట్టం అమలు కావాలి.

- నరసింగమ్మ, ఉపాధ్యాయురాలు, పాలమూరు



ఆంగ్ల విద్య నైపుణ్యాలు పెంపొందించాలి

● డీఈఓ సోమిరెడ్డి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో ఆంగ్ల నైపుణ్యాలు పెంపొందిం చాలని డీఈఓ సోమిరెడ్డి సూచించారు. బుధవారం ఆయన చాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెడ్పీహెచX ఎస్ గుండుమాల్ పాఠశాలలో పని చేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీకాంతX , రాములు రూపొందించిన సీసీఈ ఆంగ్ల మూల్యాంకన పుస్తకాన్ని (ఆంగ్ల అభ్యాస దీపిక)ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈఎల్‌టీఏ రాష్ట్ర కన్వీనర్ నాగం రఘురాంరెడ్డి, జిల్లా అధ్యక్షులు మునిర్ అహ్మద్, ఇబ్రహీం, రవీందర్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో దళితులపై దాడులు అమానుషం

పాలమూరు: తెలంగాణ, ఆంధ్రప్రదేశX రాష్ట్రాల్లో దళితులపై దాడులు జరగడం అమానుషమని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బి.వెంకటస్వామి అవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దళితుల, మైనారిటీలపై దాడులకు నిరసనగా తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అద్దంకి దయాకర్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. రోజురోజుకు దాడులు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఎన్ని చట్టాలు చేసినప్పటికీ అగ్రవర్ణాలు దాడులు చేస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో దళితులను కనీసం మనుషులుగా చూడడంలేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం దళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో బ్యాగరి మణ్యం, మాల నాయకులు పాల్గొన్నారు.

27న డీఎస్ఎంఎం సెమినార్



కేవీపీఎస్ జెండాను ఎగురవేసి నినాదాలు చేస్తున్న నాయకులు

పాలమూరు: దళిత సోషగ్ ముక్తి మంచX (డీఎస్ఎంఎం)జాతీయ సమావేశాలు, సెమినార్ ఆగస్టు 27, 28తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.అరుణ తెలిపారు. బుధవారం అనుబంధ సంఘం కేవీపీఎస్ జెండాను ఆమె జిల్లా కేంద్రంలోని జగ్జీవనX రాం నగర్‌లో ఎగురవేశారు. అనంతరం అరుణ, ఆదివిష్ణులు మాట్లాడుతూ రాజ్యాంగం- సామాజిక న్యాయం - సవాళ్లు అనే అంశంపై జరిగే సెమినార్‌కు మేధావులు, దళితులు, ప్రజలు అధికసంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. పలురాష్ట్రాలనుంచి 300మంది ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దళితులపై దాడులు పెరిగాయన్నారు. కార్యక్రమంలో కృష్ణయ్య, నాగరాజు, నరేందర్, తిరుమలయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

● ప్రైవేటు స్కూల్ అసోసియేషనX గౌరవ సలహాదారు జలజం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 5న నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ప్రైవేటు స్కూల్స్ అసోసియేషనX గౌరవ సలహాదారు జలజం సత్యనారాయణ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో సంఘం జిల్లా సర్వసభ్య సమావేశాన్ని అధ్యక్షుడు ఎనX .ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. టీచర్స్ డే సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాలని తీర్మానించారు. ఇందుకు సంబంధించి ప్రతి పాఠశాల నుంచి ఒక ఉత్తమ ఉపాధ్యాయున్ని ఎంపిక చేసి పంపించాలని కోరారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు రాంచందర్‌జీ, భానుప్రకాశX , మాధవి, సంఘచార్యులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల తయారీలో బాలభవనX విద్యార్థులు



మబూబ్‌నగర్‌టౌన్: పట్టణంలోని బాలభవనX లో పలువురు విద్యార్థులు కళాకారుడు రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల తయారీలో నిమగ్నమయ్యారు. వినాయక చవితి పర్వదినం ఈ నెల 25న ఉండడంతో మట్టితో విగ్రహాలను బాలలు తయారు చేస్తున్నారు.

ఎన్నికల గోడపత్రికను ఆవిష్కరణ

పాలమూరు: విద్యుతX శాఖలో పనిచేస్తున్న కార్మికులు నిజాయితీపరుడిని కార్మికసంఘం నాయకుడిని ఎన్నుకోవాలని ఉమ్మడి జిల్లా 327 కార్యదర్శి బాల్‌రాజ్ కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యుతX భవనX దగ్గర ఎన్నికల గోడపత్రికను ఆవిష్కరించారు. రీజినల్ అధ్యక్షుడు యం.డి షాహెద్‌అలీ, బాభ్యనాయక్, ఉదయ్‌కుమార్, వెంకటరాములు, మెహర్, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

బీపీహెచX ఎస్‌లో నాణేలు, గవ్వల ప్రదర్శన

మహబూబ్‌నగర్ టౌన్: పట్టణంలోని బీపీహెచX ఎస్ లో బుధవారం నాణేల, గవ్వల ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజా ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె పురాతన నాణ్యాలను, వివిధ రకాల గవ్వలను, విదేశీ, స్వదేశీ కరెన్సీని తిలకించి నిర్వాహకుడు నాగభూషణంను అభినందించారు. ఈ ప్రదర్శన వల్ల విద్యార్థుల్లో జ్ఞానం పెరుగుతుందన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

కృష్ణానీరు పాలమూరు జన్మహక్కు

- జిల్లాల మధ్య నీటి తగవుకు కుట్ర
- జూరాల బ్యాక్‌వాటర్‌తోనే నారాయణపేట అభివృద్ధి
- టీజేపీసీ చైర్మX రాజేందర్‌రెడ్డి



పాలమూరు : కృష్ణానది నీరు పాలమూరు జిల్లా జన్మహక్కు అని టీజేఏసీ చైర్మX జి.రాజేందర్‌రెడ్డి అన్నారు. జూరాల బ్యాక్ వాటర్‌తో పేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టి పూర్తి చేయడంతోనే అవశేష మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని రిటైర్డ్ ఇంజనీర్లు నెత్తినోరు మొత్తుకుని చెబుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రధానంగా సాగునీటి విషయంలో జిల్లాకయ్యే అన్యాయాన్ని సహించి ఊరుకుంటే భవిష్యత్X తరం క్షమించదంటున్నారు. ఈ విషయంలో టీజేఏసీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఉద్యమం చేస్తున్న రాజేందర్‌రెడ్డితో ఈ వారం ప్రత్యేక ఇంటర్వ్యూ..

జలవనరులు, మహబూబ్‌నగర్ జిల్లా భవిష్యత్-కార్యాచరణపై నిర్వహించిన సదస్సుపై మీ ఉద్దేశం ఏమిటి..?

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి సమస్య పరిష్కారం, అభివృద్ధి చెందాలంటే ఏజ చేయాలనే విషయంపై ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలకు అవగాహన కల్పించి, ఏకతాటిపైకి వచ్చి ఉద్యమం చేయాలనే ఉద్దేశంతో ఈ సదస్సు ఏర్పాటు చేశాం. వరదనీటిని జూరాల నుంచి ప్రతిరోజు రెండు టీఎంసీల చొప్పున 30 రోజుల పాటు 60 టీఎంసీల వరకు వాడుకోవచ్చు. దానికోసం ప్రణాళిక చూపించినప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదు.

ప్రజలకు ప్రభుత్వం మేలు చేయదా..?

అసలు ప్రభుత్వానికి ప్రజలకు మేలు చేయాలని లేదు. ఒక వేళ ఉంటే ఇంతమంది సాగునీటి విషయంలో గగ్గోలు పెడుతుంటే ఎందుకు పట్టించుకోదు. అనుభవజ్ఞులు, రిటైర్డ్ ఇంజనీర్లు ఎంతో మంది వెనుకబడిన పాలమూరు జిల్లాలో సాగునీటి అమలు తీరు గురించి చెప్పిన మాటలను ఎందుకు పట్టించుకోవడం లేదు. అవశేష మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి కోసం జూరాల బ్యాక్ వాటర్ ద్వారా నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టి పూర్తి చేయడంతోనే సాధ్యమవుతుందనే విషయాన్ని ఎలా చెప్పాలో తెలియడం లేదు. ప్రజలను భాగస్వామ్యం చేయకుండా అభివృద్ధి సాధ్యం కాదు. ఇక్కడ ఉండే ప్రజలకు అన్యాయం చేసే జీఓ నెం.159 పూర్తిగా మోసపూరితమైంది.

రౌండ్‌టేబుల్ సమావేశం ఎందుకోసం పెట్టారు..?

పాలమూరు ప్రజల ఆవేదన అర్థం చేసుకోండి. కృష్ణాజలాల పంపకంలో పాలమూరుకే ప్రాధాన్యమివ్వాలి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు న్యాయంగా సాగునీటిని సాధించేందుకు ఐక్యంగా ఉద్యమిద్దామని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేసినవి. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్‌ఎల్‌ఐ)రెండుగా విభజించి అమలు చేయాలి. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను తక్షణమే పూర్తిచేయాలి. నిర్వాసితులకు భూమికి భూమి, ఇంటికో ఉద్యోగం కల్పించిన తర్వాతనే ప్రాజెక్టు పనులు చేపడుతామని చెప్పిన కేసీఆర్ మాట నిలబెట్టుకోవాలి. పీఆర్‌ఎల్‌ఐ పథకాన్ని డిండిగా మార్చిన దుస్థితిని అడ్డుకుని పాలమూరు ద్వారా నల్లగొండకు నీరు తరలించడాన్ని అడ్డుకుందామని.. తెలంగాణకు నీటి కేటాయింపు ఉన్న కృష్ణానది నీటిలో మహబూబ్‌నగర్-రంగారెడ్డి జిల్లాలకు న్యాయమైన నీటి వాటా సాధించేందుకు ఐక్య ఉద్యమ ప్రణాళికను ప్రకటించాం. ప్రస్తుతం అందరం విడివిడిగా పోరాటం చేస్తున్నాం.

ప్రజలను రెచ్చగొట్టేందుకే సమావేశాలు పెడుతున్నారని కొందరు విమర్శలు చేస్తున్నారు కదా.. దీనిపై ఏమంటారు..?

ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసేటప్పుడు మేం ఏం చేసినా మంచిదే. ఇప్పుడు చేసేది మాత్రం ప్రజలను రెచ్చగొట్టడమా. ఇదెక్కడి న్యాయం. ప్రభుత్వం ప్రజల వద్దకు వచ్చి పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయి. ఉమ్మడి పాలమూరు జిల్లా వెనుకబడిన, కరువు జిల్లాగా చెప్పుకునేందుకే పనికొస్తోంది. కేసీఆర్‌ను నెత్తిమీద పెట్టుకుని సీఎంను చేసిందే టీజేఏసే అని అందరు మమ్ములను నిలదీస్తున్నారు. జిల్లా ప్రజలను కేసీఆర్ మోసం చేస్తున్నారు.

నారాయణపేట ప్రాంత అభివృద్ధికి శాశ్వత పరిష్కారమేమిటి..?

నారాయణపేట ప్రాంత అభివృద్ధి కోసం అక్కడి ప్రజలు ఐక్యంగా జీఓ నెంబర్ 69 అమలు చేయాలని పోరాటం చేస్తున్నారు. దాంతో పాటు జూరాల బ్యాక్ వాటర్ నుంచే పీఆర్‌ఎల్‌ఐ ఫేజ్-1 చేపట్టి పూర్తి చేయడంతోనే నారాయణపేట నుంచి వికారాబాద్, పరిగి, కందుకూరు వరకు సాగునీరు అందే అవకాశం ఉంది.

శ్రీశైలం నిర్వాసితులు

పోరాటాలకు సిద్ధం కావాలి

- తెలంగాణ నవ నిర్మాణ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మురళీధర్‌గుప్త

చిన్నంబావి: శ్రీశైలం నిర్వాసితులు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ నవ నిర్మాణ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మురళీధర్‌గుప్త పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మండల పరిధిలోని గూడెం గ్రామంలో పర్యటించి నిర్వాసితుల కుటుంబాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 40 వేల ఎకరాలు సారవంతమైన భూములు కోల్పోయిన 11 వేల 192 కుటుంబాలు నేటికి సరైన పరిహారానికి నోచుకోలేదన్నారు. 40 సంవత్సరాల క్రితం ఎకరానికి రూ. 6 వందల చొప్పున పరిహారం ఇచ్చి మోసం చేశారని వాపోయారు. అనేకసార్లు కోర్టులో కేసులు వేసినా ప్రభుత్వం పట్టించుకున్న పాపానపోలేదన్నారు. జీవో నెం. 98, 68ల ద్వారా అర్హులైన వారికి ఉద్యోగాలు కల్పిస్తామని 1996లో జీవో జారీ చేసి నేటికి అమలు పర్చడం లేదన్నారు. ఆంధ్రప్రాంతంలో 2,100 మందికి ఉద్యోగాలు కల్పించారని, తెలంగాణ ప్రాంతంలో 190 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. ఈ విషయమై అనేక సార్లు పోరాటాలు చేసినా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి జూపల్లి పట్టించుకోవడం లేదని వాపోయారు. 170 రోజులు రిలే నిరాహార దీక్షలు, అసెంబ్లీ ముట్టడి వంటి కార్యక్రమాలు చేపడితే నిర్వాసితులపైనే కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఉమ్మడి జిల్లాలో అర్హులైన నిర్వాసితులకు ఉద్యోగం లేదా ప్రతి కుటుంబానికి పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వనపర్తి జేఏసీ కన్వీనర్ రాజారాంప్రకాష్, జేఏసీ చైర్మన్ వేణుగోపాల్, నవ నిర్మాణ వేదిక అధ్యక్షుడు మునికుమార్, శ్రీశైలం నిర్వాసిత నాయకులు దామోదర్‌రెడ్డి, నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా నాయకులు చిన్నఖాజా, ముంత రాంచంద్రయ్యయాదవ్, శశీధర్, రాజేందర్, రాముడు, రాఘవేందర్‌శెట్టి, సుధాకర్, జహంగీర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మురళీధర్‌గుప్త

ఎస్సీ వర్గీకరణ సాధనకై ఐక్యంగా ఉద్యమిద్దాం

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

నాగర్‌కర్నూల్ అర్బన్: ఎస్సీ వర్గీకరణ సాధించేందుకు ఐక్యంగా ఉద్యమించాలని మందకృష్ణ మాదిగ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లాకేంద్రంలోని సాయిగార్డెX లో వర్గీకరణ చట్టబద్ధత సాధించాలని రెండు రాష్ట్రాల ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి సభా స్థలానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఎస్సీ వర్గీకరణలో భాగంగా గత 23 సంవత్సరాలుగా ఉద్యమించాం. అడ్డంకులను, అవాంతరాలను, సవాళ్లను ఎదుర్కొని నిలబడినం పోరాటం సాగిస్తున్నామన్నారు. వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలంటే రాజ్యాంగ పరంగా సవరణ చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ప్రభుత్వాలు మారుతున్నా ఎస్సీవర్గీకరణ అంశం పురోగతి సాధించలేదన్నారు. రాష్ట్ర సాధనలో ముందుండి ఉద్యమానికి ఊపిరిపోసిన దళితులను కేసీఆర్ ప్రభుత్వం విస్మరిస్తుందని విమర్శించారు. రాష్ట్రం వస్తే దళితుడినే ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్ దళితులను మోసం చేశాడని విమర్శించారు. రాష్ట్రంలో దళితుల అణగదొక్కుతూ కేసీఆర్ ప్రభుత్వం నిరంకుశ పాలన కొనసాగిస్తుందని అన్నారు. దేశం మొత్తం ఒకే పన్ను అనే అంశంతో జీఎస్టీ కూడా రాజ్యాంగంలో లేని అంశాన్ని సవరణ ద్వారా అమలులోకి తెచ్చిన ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు వచ్చే సరికి దాటవేసే ధోరణితో ప్రవర్తిస్తుందని అన్నారు. నాలుగు కోట్ల ప్రజల గుండెలను మేల్కొలిపిన కళాకారుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. 1200 మంది అమరులైనారని టీఆర్ఎస్ జెండా కప్పిన కేసీఆర్ రాష్ట్రం వచ్చాక 360 మంది మాత్రమే ఉద్యమంలో అమరులైనారని అధికారికంగా ప్రకటించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందుండి త్యాగాలకు పాల్పడిన దళితులపై అధికారంలోకి వచ్చిన అగ్రవర్ణాలు దాడులకు పాల్పడుతూ హత్యలుచేస్తూ దళిత బహుజనులను అణగదొక్కుతున్నారు. ఓటు హక్కును వినియోగించుకొని రాజ్యాధికారం దిశగా దళిత బహుజనులు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ నేతృత్వంలో దళిత సామాజికవర్గం రాజ్యాధికారం సాధించేందుకు పోరాటాలు సాగిస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. దళితులపై అకారణంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అగ్రకుల ఆధిపత్యపోరును ఎదుర్కోవాలంటే దళిత సమాజం ఐక్యం కావాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. మస్తాX ఆధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్‌ఎఫ్, ఏఈఎఫ్ నేతలు వంకేశ్వరం నిరంజX , ధర్మరాజు, విజయ్, ఖాసీం, విష్ణు, విజయ్, వార్డెX చెన్నయ్య ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నేతలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

'సమస్యలను పరిష్కరించేదాక సమ్మెను కొనసాగిస్తాం'

నాగర్‌కర్నూల్ టౌన్: ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించేదాక సమ్మెను కొనసాగిస్తామని సెర్ఫ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.పాండయ్య పేర్కొన్నారు. తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ సెర్ఫ్ మండల స్థాయి ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారానికి ఎనిమిదవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి అక్కడే నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పాండయ్య మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ వారం రోజులుగా చేపట్టిన సమ్మెకు ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేకపోవడం దారుణమని అన్నారు. సెర్ఫ్ రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 18,500 చెల్లించాలని, హెచX ఆర్, భీమా సౌకర్యాలు కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ఉద్యోగులు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామి, ఉపాధ్యాక్షడు సైదులు, సహాయ కార్యదర్శి శారద, నాయకులు చెన్నకేశవులు, రామకృష్ణ, శ్రీనివాసులు, మమత, శివలీల, అశోక్, సువర్ణ, మీణ, భార్గవి, కల్పన, నిరంజX , వసంత, శ్రీనివాసులు, మల్లేష్, భారతయ్య, సల్మ, నవీX , రవికుమార్, చంద్రకళ, కిరణ్, కృష్ణ, లోకిలాల్, శారధ పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలుపుతున్న సెర్ఫ్ ఉద్యోగులు

డీఈఓ ఆకస్మిక తనిఖీ

ఊర్కొండ: నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల పరిధిలోని రాచాలపల్లి ప్రాథమికొన్నత పాఠశాలను బుధవారం జిల్లా విద్యాధికారి జనార్దX రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించి కొన్ని రోజులు నుంచి విధులకు గైర్హాజరవుతున్న రామకృష్ణ అనే ఉపాధ్యాయున్ని గతంలోనే హెచ్చరించినా... విధులకు హాజరు కాకపోవడంతో ఆయనపై కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని తెలిపారు. విద్యార్థులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న డీఈఓ జనార్ధన్‌రావు

సినిమా గ్రేడ్

వెంకటరమణ: లై
దేవి : జయ జానకి నాయక
రాఘవేంద్ర : నేనేరాజు నేనేమంత్రి
శ్రీనివాస : ఫిదా

సబ్సిడీ పథకాలను వినియోగించుకోవాలి

● టీఆర్ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు, పరిగి మాజీ ఎమ్మెల్యే టి.హరీశ్వర్‌రెడ్డి

బాలానగర్: ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బాంధవుడని, గ్రామాల్లోని యువకులు సబ్సిడీ పథకాలను వినియోగించుకొని ముందుకు సాగాలని టీఆర్ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు, పరిగి మాజీ ఎమ్మెల్యే టి.హరీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన బాలానగర్ మండలంలోని గుండేడ గ్రామ శివారులో విశ్వనాథరాజు అనే అభ్యుదయ రైతు వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ క్షేత్రంలో అత్యంత ఆధునిక పద్ధతిలో చేపలు పెంచే విధానాన్ని పరిశీలించారు. కేవలం 11 గుంటల భూమిలో ఆధునిక చేపల పెంపకం షెడ్డును ఏర్పాటుచేసి 60 టన్నుల దిగుబడి సాధించే విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా క్షేత్ర యజమాని విశ్వనాథరాజు చేపలు పెంచే విధానాన్ని, దాణా వేసే విధానం, రీసైక్లింగ్ విధానం గురించి హరీశ్వర్‌రెడ్డికి వివరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల గురించి వివరించారు. గ్రామాల్లోని విద్యావంతులైన యువజనులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకొని విశ్వనాథరాజు మాదిరిగా తాను ఉపాధి పొందడంతో పాటు, మరో 10 మందికి ఉపాధి కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజల అవసరాలకు తగినంత చేపలు లభించకపోవడంతో ఇతర రాష్ట్రాల నుంచి హైదరాబాద్ నగరానికి దిగుమతి అవుతున్నాయని తెలిపారు. తెలంగాణ రైతులు కూడా అతి తక్కువ నీటితో చేపలు పెంపకం చేపట్టి లబ్ధి పొందాలని ఆయన సూచించారు. సమావేశంలో రైతు విశ్వనాథరాజు ఉన్నారు.



ఆధునిక చేపల క్షేత్రంలో చేపల పెంపకం గురించి తెలుసుకుంటున్న హరీశ్వర్‌రెడ్డి

● ఇంటర్వ్యూ

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి

● ఎస్సై నిరంజన్ రెడ్డి



బాలానగర్: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో యువజనులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తమతమ గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్సై నిరంజన్ రెడ్డి సూచించారు. బుధవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

వినాయకచవితి సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు మీరిచ్చే సందేశం ఏమిటి?

ఎలాంటి ఘర్షణలకు అవకాశం ఇవ్వకుండా భక్తిభావంతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తజనులు ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి.

మండలంలోని అన్ని గ్రామాల్లో విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి పోలీసుశాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలా.?

విగ్రహాలను ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారో అన్న విషయం ముందుగా పోలీసులకు తెలియజేసి, అనుమతి పొందాలి.

నవరాత్రి పూజల అనంతరం నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు నిర్వహిస్తారు. ఊరేగింపునకు సంబంధించి ముందుగా సమాచారం ఇవ్వాలా.?

పూజల అనంతరం ఏరోజు ఊరేగింపు నిర్వహిస్తారో ముందుగా పోలీసులకు తెలియజేయాలి. ఊరేగింపులు ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా నిర్వహించాలి. డ్యాన్స్‌ల కార్యక్రమం కన్నా భక్తిపాటలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఆధ్యాత్మిక భావనతో కార్యక్రమాలు చేపట్టాలి.

ఊరేగింపు సందర్భంగా డీజేలకు అనుమతి ఉందా.?

ఊరేగింపుల సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లోను డీజేలకు అనుమతి ఇవ్వడం కుదరదు. ఎవరైనా డీజే పెట్టి పాటల డ్యాన్స్‌లు చేస్తే కఠినచర్యలు తీసుకుంటాం. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలందరు భక్తిభావంతో ఆధ్యాత్మిక భావనతో భక్తి గేయాలకు, భజన కీర్తనలకు ప్రాధాన్యత నిర్వహించి, ఉత్సవాలను నిర్వహించాలి. సినిమా పాటలకు వీలైనంత దూరంగా ఉండడం మంచిది.

అన్నను హతమార్చిన కేసులో తమ్ముడి రిమాండ్

సహకరించిన మరో ఇద్దరికి కటకటాలు

మిడ్జిల్: ఆస్తి కోసం తోడబుట్టిన అన్నను హతమార్చిన ఘటనలో తమ్ముడిని, అతనికి సహకరించిన మరో ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రవీందర్‌రెడ్డి, ఎస్సై ఆవుల సైదులు తెలిపారు. ఘటనకు సంబంధించి బుధవారం నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి, ఇందుకు గల కారణాలను వారు వివరించారు. ఈనెల 14న మిడ్జిల్ మండలంలోని కొత్తూర్ గ్రామానికి చెందిన ఆంజనేయులు(40) అదృశ్యమయ్యాడని అతని భార్య పద్మ స్థానిక పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దర్యాప్తులో భాగంగా ఆంజనేయులును అతని తమ్ముడు శ్రీశైలం హతమార్చినట్లు తెలిసిందని, వెంటనే అతన్ని అదుపులోకి తీసుకొని విచారించి పూర్తిస్థాయి వివరాలను తెలుసుకున్నట్లు చెప్పారు. ఆంజనేయులు, శ్రీశైలంలకు తమ స్వంత భూమి నాల్గు ఎకరాలు ఉందని, దీంతో పాటు గ్రామంలోని మరో 11 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఆస్తిని ఇద్దరు పంచుకోగా ఆంజనేయులుకు 11 కుంటల భూమి ఎక్కువగా రావడంతో అది కూడా సమానంగా పంచివ్వాలని కులస్తుల మధ్య శ్రీశైలం పంచాయితీ పెట్టాడు. ఆ భూమిని ఇచ్చేది లేదని ఆంజనేయులు చెప్పడంతో అతన్ని హతమార్చాలని శ్రీశైలం పథకం పన్నాడు. ఇందులో భాగంగా ఈనెల 14న రాత్రి గ్రామంలో బోనాల పండుగ అనంతరం ఆంజనేయులు బావి వద్దకు వెళ్లేది చూసి శ్రీశైలం వెంటనే అతన్ని అనుసరించాడు. స్టార్టర్ డబ్బా వద్ద మరమ్మతు చేస్తున్న ఆంజనేయులును చూసి శ్రీశైలం గొడవ పడ్డాడు. ఆవేశంలో స్టార్టర్ డబ్బాలో ఉన్న స్క్రూడ్రైవర్‌తో ఆంజనేయులు గొంతుపై పొడవడంతో అతను కుప్పకూలపడగా వెంటనే గడ్డివాములో దాచిపెట్టిన గొడ్డలితో నరికాడు. శవాన్ని వాగులో పడేసేందుకు ప్రయత్నించగా సాధ్యం కాకపోవడంతో వెంటనే గ్రామంలోకి వెళ్లి సోకలిపాండు, పాపకంటి విష్ణుల సాయంతో నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలం పాపగల్ శివారులోని దుందుబీవాగులో కంపచెట్టు పక్కన కానుగచెట్టు కింద శవాన్ని ఎవరు గుర్తు పట్టకుండా బోర్లా పడేసినట్లు నిందితులు తమ విచారణలో ఒప్పుకున్నట్లు సీఐ, ఎస్సైలు వివరించారు. ముగ్గురిని రిమాండ్‌కు తరలించామని వారు వివరించారు. సమావేశంలో ఏఎస్సై జహంగీర్, సిబ్బంది రామస్వామిగౌడ్, రాజు, విష్ణువర్ధన్‌గౌడ్ ఉన్నారు.



విలేకరుల ముందు నిందితులను హాజరుపర్చిన సీఐ రవీందర్‌రెడ్డి, ఎస్సై ఆవుల సైదులు

కేవీ రెడ్డి జీవిత సంగ్రహం ఆవిష్కరణ

జడ్చర్ల: స్వాతంత్ర్య సమరయోధులు కేవీ రెడ్డి జీవిత సంగ్రహం పుస్తకాన్ని బుధవారం టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాద్మిశివకుమార్ ఆవిష్కరించారు. పట్టణంలోని శివకుమార్ గృహం వద్ద కేవీరెడ్డి సమక్షంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో దయానంద విద్యామందిరం హెచ్ఎం కృష్ణయ్య, బాద్మిధ్రువకుమార్, నాయకులు నవీన్‌చంద్రరెడ్డి, బాలుముదిరాజ్, రాజులాహోటీ తదితరులున్నారు.

డీఎస్ఎంఎం సమావేశాల విజయవంతం కోసం కేవీపీఎస్ జెండావిష్కరణ

జడ్చర్ల: దళితశోషణ్ ముక్తిమంచ్ జాతీయ సమావేశాలు విజయవంతం కావాలని పేర్కొంటూ బుధవారం పట్టణంలోని తెలంగాణ దర్గా చౌక్ వద్ద కేవీపీఎస్ జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఈనెల 27, 28వ తేదీల్లో హైదరాబాద్‌లో సమావేశాలు జరుగుతాయని సమితి నాయకుడు జగన్ తెలిపారు. కార్యక్రమంలో శంకర్, నాగరాజు, గద్దశ్రీను, శారద, సుజాత, వెంకటేష్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మైనార్టీ బాలుర గురుకులాల ప్రిన్సిపాల్‌గా ఫర్వీన్‌బేగం



జడ్చర్ల అర్బన్: తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా ఫర్వీన్‌బేగంను నియమిస్తూ విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం ఫర్వీన్‌బేగం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈమె ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించారు. రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా నియామకమైన అనంతరం ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది ఆమెను అభినందించారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నోటుపుస్తకాల పంపిణీ

జడ్చర్ల: వాసవీక్లబ్ ఆధ్వర్యంలో జడ్చర్ల గ్రామ పంచాయతీ ఇందిరానగర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాలలోని 127 మంది విద్యార్థులకు క్లబ్ చార్టర్డ్ అధ్యక్షుడు ఆలంపల్లిమనోహర్ విరాళం ఇవ్వగా, ఆయన చేతులమీదుగానే నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఆనందస్వామి, శశికళ, మేడిశెట్టిరామకృష్ణ, కండెకృష్ణ, ఆగిరులక్ష్మయ్య, పాండు, విజయానంద్, కవిత, సుజాత హెచ్ఎం రాంమోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజన బాలికల వసతిగృహంలో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

జడ్చర్ల అర్బన్: గిరిజన బాలికల వసతిగృహంలో చేరేందుకు విద్యార్థినులు దరఖాస్తులు చేసుకోవాలని అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సంధ్యారాణి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వసతిగృహంలో సీటు కోసం గిరిజనుల బాలుర వసతిగృహంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత.. కేసు నమోదు

మిడ్జిల్: మండలంలోని వాడ్యాల దుందుబీవాగు శివారు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై జహంగీర్ తెలిపారు. మంగళవారం రాత్రి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను గ్రామ వీఆర్వో వెంకటేష్ పట్టుకొని తమకు అప్పగించినట్లు ఆయన వివరించారు.

యువతి అదృశ్యం.. కేసు నమోదు



మల్లీశ్వరి

మిడ్జిల్: మండలంలోని వాడ్యాల గ్రామానికి చెందిన మల్లీశ్వరి అదృశ్యమైనట్లు ఎస్సై ఆవుల సైదులు బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన శ్రీశైలం కుమార్తె మల్లీశ్వరి ఈనెల 18న ఇంటి నుంచి సూర్యలత స్పిన్నింగ్ మిల్లులో పనిచేసేందుకు వెళ్లింది. సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో బంధువులు, తెలిసిన వారి ఇళ్లలో వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు.

గీతాంజలి పాఠశాలను సీజ్ చేయాలి

● ప్రజా సంఘాల డిమాండ్

నవాబ్‌పేట: విద్యార్థిని మృతికి కారణమైన మండల కేంద్రంలోని గీతాంజలి పాఠశాలను డీఈఓ స్పందించి వెంటనే సీజ్ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు శాంతయ్య, బహుజన సమాజ్ పార్టీ నాయకుడు రాంచంద్రయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థిని శ్రావణిని ఆదుకోవాలంటూ దళిత బహుజన ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. గీతాంజలి పాఠశాలకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాములు అనధికార యజమానిగా కొనసాగుతున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆనంద్, బక్కబాలయ్య, ఆంజనేయులు, రాములు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చాలి

● బీజేపీ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్

మిడ్జిల్: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం అమలుచేయడం లేదని బీజేపీ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, దళితమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ దళితమోర్చ నాయకుల సమావేశాన్ని ఏర్పాటుచేసి, నూతనంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బాలును బీజేపీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన పలు అంశాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జహంగీర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, నాయకులు గోపాల్, ఈశ్వర్, రాము, రమేష్‌గౌడ్, నరేష్, విష్ణు, రవి, రాజేష్ తదితరులున్నారు.

కంప్యూటర్ బోధకులను నియమించాలని తహసీల్దార్‌కు వినతి

జడ్చర్ల: ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 2009 ఉచిత నిర్బంధ బాలల హక్కుచట్టం ప్రకారం ప్రతి ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ బోధకులను నియమించాలంటూ బుధవారం తహసీల్దార్ లక్ష్మీనారాయణకు విద్యార్థి జేఏసీ నాయకులు వినతిపత్రం అందించారు. పాఠశాలలకు కంప్యూటర్లను పంపిణీ చేశారని, ప్రస్తుతం బోధించే వారు లేకపోవడంతో అవి మూలన పడ్డాయని పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు కంప్యూటర్ విజ్ఞానం కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. వినతిపత్రం అందించిన వారిలో హరిబాబు, వెంకటేష్, చంద్రబాబునాయక్, పవన్ కల్యాణ్, గోవర్ధన్ తదితరులున్నారు.

జడ్పీహెచ్ఎస్‌కు ప్రహరీ నిర్మాణం చేపట్టాలని సర్పంచ్‌కు వినతి

జడ్చర్ల అర్బన్: జడ్చర్ల జడ్పీహెచ్ఎస్‌కు ప్రహరీ నిర్మాణం చేపట్టాలంటూ పాఠశాల పూర్వపు విద్యార్థులు బుధవారం సర్పంచ్ బుక్కవెంకటేశ్ కు వినతిపత్రం అందించారు. పాఠశాలకు ఉన్న ప్రహరీ కొన్నినెలల క్రితం కూలిపోయిందని, ప్రహరీ లేకపోవడంతో పశువులు, పందులు, కుక్కలు, గొర్రెలు తదితర జీవాలు పాఠశాలలోకి వస్తున్నాయని, దీంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇటీవల గ్రామసభలో ప్రహరీ నిర్మాణం చేపట్టేందుకు తీర్మానం చేశారని, తీర్మానం మేరకు వెంటనే పనులను ప్రారంభించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో పూర్వవిద్యార్థులు శివకుమార్, సురేశ్, నాగరాజు, రాజేశ్, శివకుమార్ తదితరులున్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చారకొండ: రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు బండపల్లి బాలస్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

మినీ ఇంటర్వ్యూ

అడ్డాకులను సారారహితంగా మార్చాం

● ఎక్సైజ్ ఎస్సై గణపతిరెడ్డి



అడ్డాకుల: మండలాన్ని సంపూర్ణంగా నాటుసారా రహిత మండలంగా చేశామని అడ్డాకుల ఎక్సైజ్ ఎస్సై గణపతిరెడ్డి అన్నారు. మండలంలో నాటుసారాతో పాటు బెల్లు పాపుల నిర్వాహణ, కల్తి కల్లు తయారీని పూర్తిగా అరికట్టామని తెలిపారు.

నాటుసారాను పూర్తిగా అరికట్టారా ?

వందశాతం అరికట్టాం. నాటుసార తయారీని రూపుమాపడానికి తండాల్లో గిరిజనులను చైతన్యం చేశాం. దీంతో పాటు సారాతయారీకి అవసరమైన ముడిపదార్థాలను అందుబాటులో లేకుండా చర్యలు తీసుకున్నాం. ప్రస్తుతం మండలంలో సారా తయారీ పూర్తిగా ఆగిపోయింది.

పునరావాసం కల్పించారా ?

దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం నాటుసారా, బెల్టుపాపులు, నల్ల బెల్లం విక్రయదారులను గుర్తించి వారికి ఆర్థిక తోడ్పాటును అందించడానికి సంకల్పించింది. నాటుసారాతో పాటు అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తూ పట్టుబడి జైలుకు వెళ్లిన వారికి ప్రభుత్వం ఆర్థిక పునరావాసాన్ని కల్పించింది.

ఎంత మంది లబ్ధిపొందారు ?

మండలంలో నాటుసార, బెల్టుషాపులు నిర్వహిస్తూ పట్టుబడి పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదైన 9 మందికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నాం. వారికి బర్రెల పెంపకంతో పాటు ఇతర వ్యాపారాలు చేసుకోవడానికి రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

కల్తీకల్లు మాటేమిటి ?

అడ్డాకుల మండలంలో కల్తీకల్లు అనే మాట లేదు. కల్తీకల్లు తయారీలో వాడే పదార్థాలను పూర్తిగా నిషేధించాం. దీంతో ఈత చెట్ల పెంపకంపై, స్వచ్ఛమైన కల్లు అందించడం కోసం గీతాకార్మికులు ఆసక్తి చూపుతున్నారు.

పాఠశాలల్లో ఎంఈవో తనిఖీలు



రికార్డులను తనిఖీ చేస్తున్న ఎంఈఓ నాగయ్య

అడ్డాకుల: మండలంలో విద్యాధికారి నాగయ్య బుధవారం వివిధ పాఠశాలలను తనిఖీ చేశారు. మండల పరిధిలోని కాటవరం తండా, రాంచంద్రాపూర్ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఆయా పాఠశాలల్లో త్రి-ఆర్స్ విధానం ద్వారా ఏ విధంగా విద్యాబో ధన చేస్తున్నారని ఆరా తీశారు. కాటవరంతో పాటు ఆయా పాఠశా లల్లో కొనసాగుతున్న విద్యావిధానం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడలకు పేరూర్ విద్యార్థి ఎంపిక

దేవరకద్ర: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లాస్థాయి రింగ్‌బాల్, టెన్నిస్ ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలో మండల పరిధిలోని పేరూర్ గ్రామ పాఠశాలలో చదువుతున్న నవీన (8వ తరగతి) అనే విద్యార్థిని జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినికి పీఈటీ చంద్రశేఖర్, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

అడ్డాకుల: మండలంలోని తిమ్మాయపల్లి తండాకు చెందిన హర్యానాయక్ అనే రైతు పురుగుల మందు తాగి మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం న్యాయవాది జి.మధుసూదన్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట గ్రామ సర్పంచు హన్మంతునాయక్, నాయకులు కిషన్, తిరుపతినాయక్, రవి, మోతీలాల్, గోపాల్‌నాయక్, లాల్‌సింగ్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీహరి, రంజిత్, నవీన్, ఉన్నారు.

గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయండి

● ఎంపీడీవో గోపాల్

భూత్పూర్: మండలంలోని గ్రామాల్లో అసంపూర్తిగా, పెండింగ్‌లో ఉన్న మరుగుదొడ్లను వెంటనే పూర్తి చేయాలని, అదే విధంగా లబ్ధిదారులకు మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించి పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ గోపాల్ పంచాయతీ కార్యదర్శులకు, ఈజీఎస్ ఉద్యోగులకు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో మాట్లాడారు. మరుగుదొడ్లు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఓ విమల, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

'తెలంగాణ విమోచన దినం పాటించాలి'

ఇటిక్యాల: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని ఇటిక్యాల బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దారు మంజులకు వినతిపత్రం అందజేశారు. నిజాం పరిపాలనలో దేశానికి స్వాతంత్య్రం వచ్చినా హైదరాబాద్‌కు స్వాతంత్య్రం రాలేదని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ హయాంలో విమోచనదినం నిర్వహించాలని తహసీల్దారుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు దశరథం సాగర్, నాగరాజు యాదవ్, శ్రీహరినాయుడు పాల్గొన్నారు.

ఘనంగా షాలీపహిల్వాన్ ఉర్సు

మానవపాడు: మండలంలోని అమరవాయి గ్రామంలో షాలీ పహిల్వాన్ ఉర్సు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన ప్రకాశంగౌడ్, ఊశన్ననాయుడు కుటుంబీకుల ఇంటి నుంచి కిట్టీలను తీసుకెళ్లి షాలీపహిల్వాన్‌కు సమర్పించారు. ఉత్సవాల్లో ఎంపీపీ జయమ్మప్రకాష్‌గౌడ్ హాజరయ్యారు. పహిల్వాన్లు కుస్తీల్లో పాల్గొని తమ వంతు బలప్రదర్శనతో ప్రసాదాన్ని దక్కించుకున్నారు.

జాతరప్పుడే గుర్తుకొస్తది..!

● ప్రతిపాదనలకే పరిమితమైన కోనేరు
● అసౌకర్యాల నడుమ భక్తుల దాసంగాలు



ఎండలో దాసంగాలు వండుతున్న భక్తులు (ఫైల్)

చిన్నచింతకుంట: తెలంగాణ ప్రాంతంలో పేదల తిరుపతిగా, శ్రీనివాసుని ప్రతిరూపంగా పూజలందుకొంటున్న చిన్నచింతకుంట మండలంలోని కురుమూర్తి వెంకటేశ్వరస్వామి పుణ్య క్షేత్రంలో భక్తులకు తగిన సౌకర్యాలు లేక, అవస్థలు పడుతున్నారు. క్షేత్రంలో కేవలం భక్తుల సౌకర్యాలు అధికారులకూ, ప్రజాప్రతినిధులకు కేవలం జాతరప్పుడు మాత్రమే గుర్తుకొస్తాయి. ఇక్కడ అభివృద్ధి పనులు కేవలం ప్రతిపాదనలకే పరిమితమాయ్యియి. స్వామి వారి పవిత్ర కోనేరు ప్రస్తుతం చుక్కనారు లేక వెలవెలబోతున్నది. జాతర సమయంలో కోనేరు నింపి చేతులు దులుపుకుంటారని భక్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి ఏటా స్వామి వారి జాతర కు లక్షల మంది భక్తులు వస్తున్నా, ప్రతి శని, అమావాస్య, పౌర్ణమి, పండగలు, వివాహాల సమయంలో వేల మంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం వస్తుంటారు. స్వామి కోనేరులో మునిగి తడిబట్టలతో నడుచుకుంటూ గుట్టపైకి వెళ్లి స్వామి దర్శనం చేసుకునేందుకే భక్తులు అధిక ప్రాధాన్యత నిస్తారు. అలాగే స్వామికి దాసంగాలు సైతం ఇదే నీటితో పెట్టడం ఆచారం. కానీ ప్రస్తుతం కోనేరులో నీరు లేకపోవటంతో భక్తులు నల్లాల నీటితో స్నానాలు చేస్తూ, స్వామిని దర్శించుకుంటున్నారు. అమావాస్యకు ఒక్క రోజే దాదాపు 20 వేలకు మంది భక్తులు స్వామి దర్శనం కోసం రావటం విశేషం. కోనేరు ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. కోనేరు కొంతభాగం గోడలు కూలాయి. అయితే కోనేరును పూర్తిగా ఆధునీకరించేందుకు, మరమ్మతులు చేపట్టేందుకు గానూ గతంలో రూ.కోటి మేరకు ప్రతిపాదనలు తయారు చేసి, ప్రభుత్వానికి పంపించారు. అయితే ఇది కేవలం ప్రతిపాదనలకే పరిమితమైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఎండల్లోనే భక్తుల దాసంగాలు

కురుమూర్తి భక్తులకు దాసంగాలు పెట్టేందుకు తగిన సౌకర్యాలు కరువయ్యాయి. రేకుల షెడ్లు నిర్మించినా, భక్తుల రద్దీకి తగ్గట్టుగా అవి సరిపోవటం లేదు. దీంతో భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అరకొర వసతులతో, ఎండల్లోనూ, వానల్లోనూ భక్తులు స్వామి వారికి దాసంగాలు పెడుతున్నారు. విశ్రాంతి గదులు లేక భక్తులు ఎండల్లోనే భోజనాలు చేస్తున్నారు. ప్రతి ఏటా కోటికి పైగా ఆదాయం సమకూరుతున్నా, ఆలయంలో అభివృద్ధి పనులు మాత్రం జరగటం లేదని భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, నాయకులు స్పందించాలని భక్తులు కోరుతున్నారు.

గురుకుల పాఠశాలలో అన్నం అధ్వానం

● ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీపీ



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీపీ

భూత్పూర్: మండల పరిధిలోని మహాత్మజ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో అన్నం అధ్వానంగా ఉండడంతో ఎంపీపీ సుకన్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆమె గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంలో పూర్తిగా నాణ్యత లోపించిందని, కిచిడీలా మెత్తగ ఉన్న అన్నాన్ని విద్యార్థులు ఏ విధంగా తింటారని అక్కడ ఉన్న ప్రత్యేక అధికారిని నిలదీశారు. వంట ఏజెన్సీల లోపం వల్లనే అన్నం వండడంలో నాణ్యత లోపిస్తుందని, ప్రత్యేక అధికారి రాఘవులు ఎంపీపీకి వివరించారు. అదే విధంగా కూరగాయలు, గుడ్లు, పూర్తిగా కుల్లిపోయినవి ఉన్నాయని, ఇలాంటివి విద్యార్థులకు వండిపెడితే వ్యాధులు వస్తాయని వంట ఏజెన్సీ వారిని ఆమె హెచ్చరించారు. ఇకముందు అలా జరుగకుండా చూడాలని ఆమె అధికారులకు, వంట ఏజెన్సీలను హెచ్చరించారు. అనంతరం అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈమె వెంట టీఆర్ఎస్ నాయకులు నారాయణగౌడ్, శేఖర్‌రెడ్డి, పాఠశాల ప్రత్యేక అధికారి జున్ను రాఘవులు, తదితరులు ఉన్నారు.

'కల్తీకల్లును అరికట్టాలి'

అమరచింత: కల్తీకల్లును అరికట్టాలని కోరుతూ గౌడసంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ దత్తాద్రికి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఆత్మకూర్‌కు చెందిన కొం దరు వ్యక్తులు మత్తుకల్లును అమరచింత వినియోగదారులకు విక్రయిస్తున్నారు. పలుమార్లు నచ్చచెప్పినా వినడం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మట్టి వినాయకులు



విగ్రహాలు తయారు చేస్తున్న విద్యార్థులు

వనపర్తి విద్యా విభాగం: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయురాలు చెన్న పద్మ ఆధ్వర్యంలో విద్యార్థులచే మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు. పర్యావరణాన్ని రక్షించాలనే ఉద్దేశ్యంతో మట్టి వినాయకుల ప్రాముఖ్యతను విద్యార్థులకు అవగాహన కల్పించి తయారు చేయించినట్లు వారు తెలిపారు. మొక్కలతో కూడిన మట్టి వినాయకులను కూడా తయారు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, సరస్వతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు విధులపై విద్యార్థులకు అవగాహన

పాన్‌గల్: మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో బుధవారం ఎస్సై సునీల్‌కుమార్ పోలీసు విధులపై బాలికల పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సమాజంలో ప్రజలకు, పోలీసుల మధ్య అవినాభావ సంబంధాలు, విధుల్లో నిర్వహించాల్సిన బాధ్యతల అవశ్యకత గురించి ఆయన విద్యార్థులకు సూచించారు. అదే విధంగా విద్యార్థులు పనికి వెళ్లకుండా ప్రతి ఒక్కరు చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రామస్వామి, హెడ్‌కానిస్టేబుల్ నిరంజన్, సిబ్బంది వంశీకుమార్, శ్రీశైలంచారి, శ్రీరామచంద్రుడు ఉన్నారు.

సినిమా గైడ్



రాఘవేంద్ర : లై

కూరగాయల ధరలు

రూపాయల్లో..



పచ్చిమిర్చి	30	కాకరకాయ	40
టమాట	40	చౌవులకాయ	30
వంకాయ	40	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	20
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ప్రజా ఉద్యమాలకు సిద్ధం

- డిండికి నీళ్లను తరలిస్తే ఒప్పుకోం
- నాగర్జునసాగర్ నుంచి తెచ్చుకోండి
- పాలమూరు అధ్యాయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. రాఘవాచారి



మాట్లాడుతున్న పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. రాఘవాచారి

కొల్లాపూర్ రూరల్: పాలమూరు రంగారెడ్డిని రెండు భాగాలుగా చేపట్టి ముంపును తగ్గించాలని పాలమూరు అధ్యాయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. రాఘవచారి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలో బుధవారం కేఎల్ఐ అతిథి గృహావరణలో అన్ని రాజకీయ పార్టీలనాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎగువ నుంచి దిగువకు నీళ్లుఇవ్వకుండా దిగువ నుంచి ఎగువకు నీళ్ల ఇచ్చేందుకు ప్రభుత్వం తలకిందులుగా ఆలోచన చేస్తోందఅన్నారు. తెలంగాణ ఉద్యమం చేసిందే నీళ్ల కోసమయితే తిరిగి ఇప్పుడు సాగునీటి కోసంమరో ఉద్యమం చేయాల్సిన పరిస్థితి ఏర్పండిందన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న సాగునీటీ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పాలమూరు రంగారెడ్డి పథకానికి బదులు కేఎల్ఐ కాల్వ ద్వారా నీళ్లను తీసికెళ్తే ముంపు చాలా వరకు తగ్గేదని సూచించారు. నార్లాపూర్ రిజర్వా యర్ అవసరం ఉండేది కాదన్నారు. జూరాలవద్ద ప్రాజె క్టు నిర్మాణం చేపట్టకుండా శ్రీశైలం వద్ద పాలమూరు రంగారెడ్డి వద్ద ప్రాజెక్టు చేపట్టి నారాయణపేట వరకు సాగునీరు ఎలా తీసేకెళ్లారు అని ఆయన ప్రశ్నించారు. కృష్ణా నీటిని డిండికి తరలిస్తే ఊరుకునేదే లేదని హెచ్చరించారు. డిండికి నీళ్లు తీసుకోవాలంటే నాగార్జునX సాగర్ నుంచి తీసుకోవాలన్నారు. పాలమూరు జిల్లా ప్రయో జనాల కోసం మాట్లాడితే తెలంగాణ ద్రోహులుగా ముద్ర వేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 14,28 తేదీల్లో ధర్నా కార్యక్రమాలు చేపట్టిన్నట్లువారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపా ధ్యాక్షుడు వి.సత్యం, టీడీపీ మండల అధ్యక్షుడు శివానం దం, సీపీఎం మం డల కార్యదర్శి డి.ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు మేకల నాగరాజు, టీడీపీ జిల్లా నాయకులు చంద్ర శేఖర్ శెట్టి, పసుపుల నరసింహ్మా కాం గ్రెస్ నాయకుడు నిరంజనX , భాస్కర్, అనిఫ్, బండి వెంక టరెడ్డి, బండి శ్రీను, ఆశోక్, బాలపీరు, కృష్ణయ్య, కలమంద శ్రీను పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- మంత్రిని సన్మానించిన మిల్లు కార్మికులు



జూపల్లిని సన్మానిస్తున్న సూర్యలత స్పిన్నింగ్ మిల్ కార్మికులు

కల్వకుర్తిరూరల్: రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసం లో మాట్లాడుతూ కార్మికుల సంతోషంగా ఉంటే నే పారిశ్రామికాభివృద్ధి సాధ్యమవుతుందని పే ర్కొన్నారు. సూర్యలత స్పిన్నింగ్‌మిల్ కార్మికు లు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు సహకరించిన మంత్రి జూపల్లి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి మజ్దూర్‌సంగ్ అద్యక్షుడు సూర్యప్రకాష్‌ను హైదరాబాద్‌లోని వారి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మక్బుల్, చిన్న, కార్మికులు వెంకటయ్య, స్కైలాబ్, తిరుపతయ్య, ప్రదీప్ సామేల్, ప్రజాబంధు, దస్తగిరి, శేఖర్, సురెందర్, సింహచలం, మాసయ్య, పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

కోయిలకొండ రూరల్: మహబూబ్‌నగర్ జిల్లా కొయిలకొండ మండలంలోని మల్కాపూర్‌కు చెందిన శ్రీశైలం (20) అనే బుధవారం విద్యుదాఘాతానికి గుర్త్తె మృతి చెందాడు. శ్రీశైలం పొలం వద్ద బోరు ఆనX చేయడానికి వెళ్లాడు. స్టాటర్ స్టాట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుతX షాక్ తగలడంతో శ్రీశైలం అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంతX రెడ్డి తెలిపారు.

పాము కాటుకు వ్యక్తి మృతి

కోయిలకొండ రూరల్: పాము కాటుకు గుర్త్తె వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని కొత్లాబాద్‌లో జరిగింది. ఎస్సై శ్రీకాంతX రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో మంగళవారం సాయంత్రం వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వస్తున్న రాంరెడ్డి (35)ని పాము కాటు వేయడంతో అతడు ఇంటికి వచ్చి సృహకోల్పోయాడు. అనంతరం తిరిగి బుధవారం ఉదయం నోట్లోంచి నురుగు కారడంతో జిల్లా ప్రభుత్వాసుప త్రికి తరలించగా మృతి చెదినట్లు ఎస్సై తెలిపారు. అతడికి పోస్టుమార్టం నిర్వహించారని ఎస్సై తెలిపారు.

ఒత్తిడితో విద్యార్థి ఆత్మహత్య



గోపికృష్ణ మృతదేహం వద్ద రోధిస్తున్నకుటుంబ సభ్యులు

గద్వాలక్రైం: చదువుపై ఒత్తిడి తట్టుకోలేక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గద్వాల జిల్లా కేంద్రంలో బుధవారం జరిగింది. తల్లిదండ్రులు, పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రంలోని వేణుకాలనీలో నివసించే మహేష్, ప్రణితల మొదటి మొదటి కుమారుడు గోపికృష్ణ(21. వారి మొదటి కుమారుడు గోపి కృష్ణ బెంగళూరులో అగ్రికల్చర్ బీఎస్సీ ఫైనలియర్ చదువుతున్నాడు. కొన్ని రోజుల క్రితం సెలవులు ఉండటంతో గద్వాలకు వచ్చాడు. అనంతరం ఫైనల్‌సెమిస్టర్ పరీక్షలు ఉండటంతో బుధవారం బెంగుళూరుకు వెళ్లాల్సి ఉంది. అయితే చదువుపై ఆసక్తి తక్కువగా ఉండటంతో బెంగళూరుకు వెళ్లేందుకు ఇష్టపడలేదు. ఫైనల్ సెమిస్టర్ పూర్తి చేసి రావాలని మంగళవారం రాత్రి తండ్రి మందలించడంతో వెళ్లేందుకు గోపికృష్ణ ఒప్పుకున్నాడు. బుధవారం ఉదయం తల్లిదండ్రులు ఇద్దరూ జాగింగ్‌కు వెళ్లిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జాగింగ్ అనంతరం ఇంటికి వెళ్లిన తల్లిదండ్రులకు ఉరేసుకున్న కుమారుడు కనిపించడంతో శోకసముద్రంలో మునిగారు. వెంటనే కొడుకును కిందకు దించి ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. చేతికి వచ్చిన కుమారుడు ప్రాణాలు కోల్పోవడంతో ఒక్కసారిగా తల్లిదండ్రు శోకసముద్రంలో మునిగిపోయారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

కొత్తకోట: వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రానికి చెందిన ఓ గృహిణి బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పట్టణానికి చెందిన భార్యభర్తలు నిరంజన్, యశోధ ఘర్షణపడ్డారు. యశోధ కిరోసిన్ ఒంటిపై పోసుకొని నిప్పంటించుకుంది. కటుంబ సభ్యులు మంటలను అర్పి చికిత్స కోసం వనపరి అసుపత్రికి తీసు కెళారు. పరిస్థితి విషమించడంతో మహబుబ్‌నగర్ లోని ఎస్‌వీఎస్ అసుపత్రికి తరలించారు. ఎవరూ ఫిర్యాదు చేయకపోవడంతో నమోదు చేయలేదని ఎస్సై రవికాంత్‌రావు తెలిపారు.

రేపు వినాయక చవితి శోభాయాత్ర

మక్తల్: ఈనెల 25న వినాయకచవితి సందర్భంగా పట్టణంలో విశ్వహిందూ పరిషత్X ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించనున్నట్లు వీహెచ్X పీ జిల్లా కార్యదర్శి భీంరెడ్డి, పట్టణ కార్యదర్శి సత్యనారాయణగౌడ్, జుట్ల హన్మంతు, విష్ణుమూర్తి, లక్ష్మీనారాయణ, అనంత్X రెడ్డి, భజరంగ్‌దళ్ నాయకులు భాస్కర్‌రెడ్డి, వాకిటి రమేష్, నర్సింహా, సోమనాథులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటలకు పడమటి ఆంజనేయస్వామి దేవాలయం నుంచి పట్టణ పురవీధుల గుండా వినాయక ప్రతిమలతో శోభాయాత్ర నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.



విద్యార్థులకు నోటు పుస్తకాలను అందిస్తున్న సంఘం నాయకులు

‘మున్నూర్‌కాపులు చదువులో రాణించాలి’

కోస్గి: మున్నూర్‌కాపు విద్యార్థులు చదువులో రాణించాలని సంఘం రాష్ట్ర నాయకుడు మ్యాడమ్ వెంకట్‌రావు అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్నూర్‌కాపులలో నిరుపేద విద్యార్థులకు ట్రస్టు తరుపున ప్రతి సంవత్సరం నోటు పుస్తకాలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం 8,9,10 తరగతులు చదువుతున్న 120 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, నాయకులు తుంకి ఆనంద్‌రెడ్డి, నాగులపల్లి నరేందర్, మ్యకాల రాజేష్, కూర ప్రభు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా ముగిసిన మండల సమావేశం

మక్తల్: మక్తల్ మండల సర్వసభ్య సమావేశం బుధవారం సాదాసీదాగా ముగిసింది. సమావేశానికి ఎంపీపీ కోళ్ల పద్మమ్మ అధ్యక్షతన వహించారు. కాగా, సర్వసభ్య సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు గైర్హాజరు కావడంపై పలువురు సభ్యులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. సమావేశాన్ని వాయిదా వేయాలని మంథన్X గౌడ్ ఎంపీటీసీ సభ్యుడు వెంకట్రాములు, ఎంపీటీసీ కుర్మయ్యగౌడ్‌లు కోరారు. ఎంపీపీ జోక్యం చేసుకొని సమావేశాన్ని కొనసాగించాలని సభ్యులను కోరారు. దీంతో ఎజెండా అంశాలను చదివి సభ్యులకు వివరించారు. మొక్కుబడిగా సమావేశం జరిగింది. సమావేశంలో ఎంపీడీఓ విజయనిర్మల, వైస్ ఎంపీపీ సునిత గోపాల్‌రెడ్డి, తహసీల్దార్ ఓంప్రకాష్, ఎంపీటీసీ సభ్యులు రవిశంకర్‌రెడ్డి, కావలిజయశ్రీ, వెంకటయ్యగౌడ్, రాజా తదితరులు ఉన్నారు.

మండపాల ఏర్పాటుకు అనుమతి పొందాలి: ఎస్సై

నర్వ: వినాయకచవితి సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన వినాయక మండపాలకు ముందస్తుగా ఉత్సవ కమిటీలు పోలీసుల వద్ద అనుమతులు తీసుకోవాలని ఎస్సై శివకుమార్ కోరారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండపాల ఏర్పాటుకు అనుమతి పొందాలని, ప్రజలకు ఆటంకం కల్గించేలా డీజే బాక్సులను ఏర్పాటుచేయరాదన్నారు. ఉత్సవాలకు సంబంధించి ఇదివరకే పంచాయతీలకు పోలీస్‌శాఖ తరపున నోటీసులు పంపామన్నారు.

ఎంపీడీఓకు సన్మానం

నర్వ: మండల ప్రజలకు మంచి సేవలు అందించినందుకు గాను పంద్రాగస్టు నాడు మంత్రి లక్ష్మారెడ్డి, కలెక్టర్ రొనాల్డ్‌రోస్ చేతులమీదుగా అవార్డు అందుకున్న ఎంపీడీఓ రాఘవను బుధవారం స్థానిక పరిషత్X లో సిబ్బంది శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు, కార్యదర్శులు ఉన్నారు.

పందుల పెంపకం కోసం ఏడీకి వినతి

మక్తల్: మండలంలో పందుల పెంపకందారులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని జేడీ దుర్గయ్యను బుధవారం ఏకలవ్య పందుల పెంపకందారుల సంఘం మండల అధ్యక్షుడు కర్నె గ్రామానికి చెందిన రాగిలి వెంకటప్ప ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మొగులప్ప, నాగరాజు, శ్రీనివాసులు, నర్సిములు, కృష్ణ, ఆశప్ప తదితరులున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కృష్ణ: ఎద్దులు పొడిచి తీవ్రంగా గాయపడిన గుడెబల్లూర్ గ్రామవాసి పంతిగి ఆంజనేయ(30) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు, కుటుంబీకుల కథనం మేరకు గ్రామానికి చెందిన ఆంజనేయ మంగళవారం తన ఎద్దులతో సొంత పొలంలో గడెం కొట్టి జట్కాలను విప్పుతుండగా అవి పొడిచాయి. తీవ్రంగా గాయపడిన అతన్ని సమీప పొలాల రైతులు రాయిచూర్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఆంజనేయకు భార్య, కుమారుడు, చిన్నారి ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సహాయ మందించి ఆదుకోవాలని సర్పంచ్X అంబ్రేష్, సిద్దలింగారెడ్డి, పూజారిలక్ష్మన్న, మజ్జిగసురేష్‌లు కోరారు.

కదలని రిక్షా.. తొలగని చెత్త



గ్రామాలకు పంపిణీ చేసిన రిక్షాలు ఇవే..

- అందుబాటులో లేని డంపింగ్ యార్డులు

నర్వ: స్వచ్ఛభారత్X లో భాగంగా గ్రామాల్లోని చెత్తను తొలగించి శుభ్రంగా ఉంచాలనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ఒకటి నుంచి మూడు రిక్షాలను జనాభాకు అనుగుణంగా పంపిణీ చేసింది. అయితే గ్రామాల్లో మాత్రం రిక్షాలు అందుబాటులో ఉన్న పారిశుధ్య సిబ్బంది కొరతతో రిక్షాలు కదలక ఆయా వాడల్లో చెత్తకుప్పలు గ్రామ వీధుల్లోనే దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత పాలకులు, అధికారులు స్పందించి కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్X ద్వారా అనుకున్న లక్ష్యాన్ని చేరువయ్యేందుకు పంచాయతీల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. అయితే, ఉపాధిహామీ పథకం కింద గ్రామ సమీపంలో డంపింగ్ యార్డులు నిర్మించాలని ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేసినా వాస్తవంగా గ్రామాల సమీపంలో పంచాయతీకి సంబంధించి ఖాళీ స్థలాలు లేకపోవడం, మరోవైపు సంబంధిత అధికారులు, పాలకులు డంపింగ్ యార్డు నిర్మాణం కోసం ముదుకు రాకపోవడం వంటి కారణాలు నెలకొన్నాయి. ఈ విషయమై లంకాల సర్పంచ్X మండ్ల చిన్నయ్యను ‘ఆంధ్రజ్యోతి’ ప్రశ్నించగా రిక్షాలు గ్రామానికి వచ్చాయే కానీ సరిపడు సిబ్బందిని నియమించుకునేందుకు ఆదాయ మార్గాలు లేకపోవడంతో ఈ విషయంలో కాస్తా ఆలోచిస్తున్నామన్నారు. త్వరలోనే గ్రామసభను నిర్వహించి పంచాయతీకి సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకుంటామన్నారు.



నర్వ వీధుల్లో తొలగించని చెత్త

మిషన్X కాకతీయ పనులను పరిశీలించిన ఏఈ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

- కాంట్రాక్టరుకు నోటీస్ జారీ

కోస్గి రూరల్: మండంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలోని ధర్మంకుంట చెరువులో పూడికతీత పనులను బుధవారం ఇరిగేషన్X ఏఈ బ్రహ్మయ్య పరిశీలించారు. ‘మిషన్X కాకతీయ పనుల నిలిపివేత’ శీర్షికన బుధవారం ‘ఆంధ్రజ్యోతి’లో ప్రచురితమైన వార్తా కథనానికి ఆయన స్పందించి, గ్రామంలో చేపడుతున్న పనుల పరిశీలనకు వచ్చారు. పనుల జ్యాపంతో పాటు, మట్టి తరలింపును ఆయన పరిశీలించారు. చెరువులోని ఒండ్రుమట్టి తరలింపు కొలతలు నమోదు చేసుకొని కాంట్రాక్టర్ రాజశేఖర్‌రెడ్డికి బుధవారం నోటీసు జారీ చేశారు. నెలరోజుల్లో పనులు పూర్తి చేయకపోతే ఇతరులకు అప్పగిస్తామని హెచ్చరించారు. చెరువులో నుంచి ఇటుక బట్టీలకు మట్టిని తరలించొద్దన్నారు.

‘మరుగుదొడ్లను నిర్మించుకోవాలి’

మండల ప్రత్యేక అధికారి దుర్గయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి దుర్గయ్య

మాగనూర్: గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకొని అంటురోగాలు ప్రబలకుండా గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి దుర్గయ్య కోరారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో అంటురోగాలు రాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను నిర్మించుకోవాలని సూచించారు. కాగా, కొందరు నిర్మించుకున్న వాటికి బిల్లులు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన ఆయన ఇకనుంచి డబ్బులు ఆపకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సీతారావమ్మ, తహసీల్దార్ వెంకటేశ్వర్‌గుప్తా, సర్పంచ్X పూలావతి, ఉపసర్పంచ్X రాధారమేష్‌గౌడ్, ఎంపీటీసీ జనార్దనమ్మ, ఏపీఓ యాదవ్‌రాజు, ఏపీఎం రామలింగం, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నారాయణగౌడ్

ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను తక్షణమే అమలుచేయాలి

పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణగౌడ్

ఊట్కూర్: ఏకీకృత సర్వీస్ రూల్స్‌పై కోర్టు తీర్పును వెల్లడించడంతో వెంటనే వాటిని అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రపతి ఆమోదంతో ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కారమైందన్నారు. ప్రభుత్వం ఆలోచించకుండా వెంటనే వాటిని అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో పర్యవేక్షణ అధికారులు లేక విద్యా వ్యవస్థ కుంటు పడుతోందన్నారు. సీపీఎస్ విధానం రద్దుచేయాలని వచ్చేనెల 1న చేపట్టిన సామూహిక సెలవుకు పీఆర్టీయూ సంపూర్ణ మద్దతు తెలుపుతోందని, ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవులు పెట్టి నిరసన తెలపాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సంతోష్‌కుమార్, కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి గోపాల్‌గౌడ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మారెడ్డి, శ్రీనివాసులు, నాయకులు సురేష్‌రావు, గురుపాదయ్య, విష్ణువర్ధన్X రెడ్డి, విశ్వనాథ్, ఫజల్‌అహ్మద్, శివకుమార్, హేమలత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు

కోస్గి: పాత పింఛన్X విధానాన్ని ప్రకటించాలని కోరుతూ సీపీఎస్ ఉద్యోగులు తమ నిరసనను వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన సీపీఎస్ ఉపాధ్యాయులు ఎంఈవో అంజలిదేవికి సెలవుపత్రాలను అందించారు.

జిల్లా స్థాయి పోటీలకు గుండుమాల్ విద్యార్థులు ఎంపిక

కోస్గి రూరల్: ఈనెల 22న జిల్లా కేంద్రంలో నిర్వహించిన టెన్నికాయిట్ జిల్లా స్థాయి జట్టుకు గుండుమాల్ జిల్లా పరిషత్X పాఠశాల విద్యార్థులు సత్యయ్య, పల్లవిలు ఎంపికైనట్లు హెచ్X ఎం వెంకట్రాముడు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీఈటీ అనంతరసేన, గ్రామసర్పంచ్X సురేష్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మధుకర్‌రావు, వెంకట్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు.

26న ఫిజిక్స్ ఉపాధ్యాయుల వర్క్‌షాపు

మహబూబ్‌నగర్‌విద్యావిభాగం: జిల్లాలోని భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు ఈ నెల 2న జెడ్పీహెచ్ ఎస్ భూత్పూర్‌లో ఒక రోజు వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు జిల్లా సైన్స్ అధికారి శరత్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. వర్క్‌షాపులో పాల్గొనే వారు 9441207571, 7386770945కు పూర్తి వివరాలను ఎస్ఎంఎస్ చేయాలని సూచించారు.



వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : నేనేరాజు నేనే మంత్రి

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్ : 9000101488
వ్యవసాయాధికారి: 7288894354
ఎంపీడీఓ: 8008377455
ట్రాన్స్‌కో ఏఈ: 9440813494
పంచాయతీ కమిషనర్ 9951524815
సీఐ: 9440795725
ఎస్ఐ: 9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

ఆహ్వాన పత్రికల విడుదల



ఎస్టీయూ 70 ఉత్సావాల కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఆవరణలో ఎస్టీయూ 70 వసంతాల ఉద్యమోత్సవ కరపత్రాలను బుధవారం ఆసంఘం నాయకులు విడుదల చేశారు. ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి ఏ. ఈశ్వర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గళం,కళం విప్పిన ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ అన్నారు. 1947 జూన్ 9న ఎస్టీయూ ఆవిర్భవించిందన్నారు. నేటికి 70 సంవత్సరాలు పూర్తి అయిందన్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు నాగర్‌కర్నూల్ పట్టణంలోని లహరీగార్డెన్ లో ఎస్టీయూ ఉద్యమఉత్సావాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రఅధ్యక్షుడు బుజంగరావు, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి హజరౌతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు మద్దిలేటి, ఉపాధ్యాక్షుడు జహీర్, శ్రీనివాసులు, సరేందర్, స్వప్న, సాయిశంకర్ పాల్గొన్నారు.

దళితలపై దాడులను అరికట్టాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న సీఐటీయు జిల్లా కార్యదర్శి డి.ఈశ్వర్

● సీఐటీయు జిల్లా కార్యదర్శి డి.ఈశ్వర్

కొల్లాపూర్ రూరల్: దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని, వెంటనే దాడులను అరికట్టాలని బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అస్టెంట్ అరుణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి.ఈశ్వర్ మాట్లాడుతూ తిండిపై కుడా నిబంధనలు పెట్టడం భావ్యంకాదన్నారు. దళితులపై దాడులు హత్యలను ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశోక్, బాలపీరు, కృష్ణయ్య, మమబూబ్, కురుమయ్య, గోవిం దమ్మ, పర్వతాలు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కిట్ పంపిణీ

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని పెద్దకారుపాముల గ్రామానికి చెందిన కాళ్ల రేణుక అనే లబ్ధిదారురాలికి డాక్టర్ మౌనిక బుధవారం కేసీఆర్ కిట్‌ను అందజేశారు. ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహిళ సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లోని గర్భిణులు ప్రభుత్వాసుపత్రిలో కాన్పులు చేపించుకుంటే ప్రభుత్వం కేసీఆర్ కిట్‌ను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



కేసీఆర్ కిట్‌ను పంపిణీ చేస్తున్న డాక్టర్ మౌనిక

మట్టి విగ్రహాలే ముద్దు

● పర్యావరణాన్ని రక్షించాలని చిన్నారుల అవగాహన



మట్టి వినాయకులతో అవగాహన కల్పిస్తున్న చిన్నారులు

కొల్లాపూర్‌రూరల్: వినాయక చవితి వచ్చిందంటే యవత వేలకు వేల డబ్బు పోగు చేసి వినాయక విగ్రహాలను గల్లీకొకటి ప్రతిష్ఠించి పూజలు చేస్తుంది. విభిన్న రకాలైన వినాయక ప్రతిమలకు కలర్ ఫుల్ కెమికల్‌తో నిండిన వినాయక విగ్రహాల కోసం పోటీ పడటం మనం చూస్తుంటాం. పర్యావరణానకి నష్టం వాటిల్లకుండా భక్తిశ్రద్ధలతో మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించుకోవాలని ఈ మధ్యకాలంలో జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. కొల్లాపూర్ పట్టణ కేంద్రానికి చెందిన చిన్నారులు మట్టి వినాయ విగ్రహాలను ప్రతిష్ఠించుకోవాలని చేస్తున్న ప్రచారం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రైవేట్ పాఠశాలలో 7వతరగతి చదువుతున్న మేఘన తన తోటి విద్యార్థులు శృతి, సుమలతో పాటు ఐదవ తరగతి చదివే రేణుకతో కలిసి మట్టి వినాయకుని విగ్రహాన్ని త యారు చేసి కాలనీలోని యువకులకు, ప్రజలకు మట్టి వినాయకుని ప్రతిష్ఠించుకోవాలని ప్రచారం చేస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు అంటున్నారు. కెమికల్‌తో తయారు చేసిన వినాయకునికి ఏన్నో పూజలుచేసి నిమజ్జనం తరవాత నీటిలో కరగక పోవడంతో నీరు కలుషితమ వుతుందని వారు వివరించారు. ఇవి ప్రతిష్ఠించడంతో పర్యావరణానికి మేలు చేసిన వాళ్లమవుతాం. చిన్నారుల స్ఫూర్తితో మట్టి వినాయకులను నెల కొల్పేందుకు ప్రాధాన్యత నివ్వాలని పలువురు కోరుతున్నారు.

మట్టి వినాయకులను ఏర్పాటు చేయాలి



మట్టి వినాయకులనే ఏర్పాటు చేయాలి. పర్యావ రణానికి అందరం కృషి చేయాలి. ఇలా చేయాకపోతే గాలి, నీరు కలుషితమవుతుంది. మనమే పర్యావరణం నాశన మయ్యేందుకు కారకుల మవుతున్నాం. అందుకే మట్టి వినాయకులనే ప్రతిష్ఠించుకోవాలని కోరు తున్నాను.

- చిన్నారి మేఘన

అవగాహన కల్పించాలి



మట్టి వినాయకుల పట్ల అవగాహన కల్పించాలి. ఉత్సవ కమిటీలకు అవగాహన కల్పించడంతో పా టు విగ్రహాల తయారీదారులకు కుడా అవగాహన కల్పించాలి. పర్యావ రణా న్ని కాపాడుకునే భాధ్యత మనం దరి పై ఉంది.

- రంగీనేని జగదీశ్వర్

విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

కోడేరు: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మండల విద్యా అధికారి ఇలియాస్ హెచ్చరించారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వపాఠశాలలను పరిశీలించారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేస్తేనే గుర్తింపు ఉంటుందని విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరెడ్డి, వెంకటేష్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'అర్హులకే మూడెకరాలివ్వాలి'



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

మొలచింతలపల్లి(కొల్లాపూర్‌రూరల్): మండల పరిధిలోని మొలచింతలపల్లిలోని దళితులకు మూడెకరాల భూ పంపిణీ లిస్టులో భూమి ఉన్నా వారి పేర్లు మాత్రమే చేర్చారని మాజీ ఎంపీటీసీ సభ్యుడు గండి భాస్కర్ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ అధికారులు గ్రామాన్ని సందర్శించి భూమి లేని నిజమైన దళితులకు భూ పంపిణీ చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో చిన్న కురుమయ్య, పెద్ద కురుమయ్య, తిరు పతమ్మ, బిచ్చమ్మ, నాగయ్య, చంద్రమ్మ, నర్సమ్మ, రాముడు, శాలమ్మ, పుట్టపాగ లింగమ్మ, అడ్డకుల సాయిలు పాల్గొన్నారు.

పండుగకు అవకాశం కల్పించాలి

కుడికిళ్ల(కొల్లాపూర్ రూరల్): గొల్ల కురుమల అరాధ్య దైవం మల్లలమ్మ పండుగను చేసుకునేందుకు అవకాశం కల్పిం చాలని కోరుతూ కుడికిళ్ల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామచందర్ ఆధ్వర్యంలో గ్రామా నికి చెందిన గొల్ల కురుమలు బుధవారం తహసీల్దార్ సరస్వతికి విన్నతిపత్రం అందజే శారు. తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలోని మల్లలమ్మ పండుగ చేసుకునే స్థలాన్ని కొంత మంది ఆక్రమించుకున్నారు అని దీంతో పండుగ చేసు కునేందుకు ఇబ్బందిగా మారిందన్నారు. కావున స్థలాన్ని తమకు అప్పాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోల్ల కురు మలు డబ్బా నాగులు, నిరంజన్ , ఆనంద్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఉన్న రేషన్ దుకాణాల్లో డీలర్లు ప్రజలకు సక్రమంగా బియ్య పంపిణీ చేయాలని తహసీల్దార్ వెంకటరమణ అన్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో రేషన్ షాపులు తెరచి వినియోగదారులకు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. సరైన టైంలోపు డీడీ కట్టాలన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

శాంతి భద్రతలకు ఆటంకపరిస్తే కఠిన చర్యలు

- ఎస్సై వెంకటరమణ



పెద్ద కొత్త పల్లి: మండలంలో ఏవ రైనా శాంతి భద్ర తలకు ఆటంకం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటావ ని ఎస్సై వెం కటరమణ బుధ వారం ఆంధ్ర జ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణలో మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

మండల ప్రజల సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యమవుతోంది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఒక పోలీసును నియమించాం. సమస్యలు ఉంటే అక్కడే పరిష్కారం చేస్తున్నాం. అలాగే పెద్దకొత్తపల్లిలో ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమేరాలను ఏర్పాటు చేశాం.

ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ ఏర్పడిన తర్వాత నేరాల సంఖ్య తగ్గిందా..?

మండలంలో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ ఏర్పడిన నాటి నుంచి ఎలాంటి నేరాలు జరగడం లేదు. గ్రామాలల్లో ప్రజలు ప్రశాతంగా ఉన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఎంత మందిపై కేసులు నమోదు చేశారు...?

మండలంలో 150 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశాం. మద్యం సేవించి వాహనం నడిపితే జరిగే నష్టాల గురించి వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నాం.

లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడిపితే శిక్షార్హులవుతారు. తప్పనిసరిగా లైసెన్స్‌లు పొంది వాహ నాలను నడపాలి. లైసెన్స్ లేకుండా నడిపితే మొదటిసారిగా జారిమానా విధిస్తాం. రెండోసారి కేసు నమోదు చేస్తాం

ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం తీర్పు సంచలనం : బీజేపీ

నారాయణపేట టౌన్ : ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సంచలనమని, ఈ తీర్పు ముస్లిం మహిళా హక్కులను కాపాడేలా ఉందని బీజేపీ నేతలు నాగురావు నామాజీ, రతంగ్‌పాండురెడ్డి అన్నారు. బుధవారం వారు ఈ విషయమై పత్రికా ప్రకటన విడుదల చేశారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే చట్టం రూపొందిస్తామని ప్రధాని మోదీ మాట నిలబెట్టుకున్నారన్నారు. సుప్రీం తీర్పును ఒకరి విజయంగా, మరొకరి పరాజయంగా భావించొద్దని, ముస్లిం మహిళల ఆత్మగౌరవం స్వాలంబన అంశంగా పరిగణించాలన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడే పార్టీలకు ఇది మింగుడు పడడం లేదన్నారు. సుప్రీం తీర్పుపై పైనార్టీ నేతలు సాదిక్, బాబు అలీ, తాజుద్దీన్ హర్షం వ్యక్తం చేశారన్నారు.

ఆంధ్రాబ్యాంకు మేనేజర్‌కు సన్మానం

ధన్వాడ : జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారిగా ఎన్నికైన స్థానిక ఆంధ్రాబ్యాంకు మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డిని బుధవారం టీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బాలకృష్ణ, రఘువీర్, పటేల్ నర్సిములు, కొండారెడ్డి, చంద్రయ్య, సంద లక్ష్మయ్య ఉన్నారు.

మినీ గోదాం నిర్మాణానికి భూమిపూజ

ధన్వాడ : స్థానిక విండో కార్యాలయం ఆవరణలో రూ.6లక్షల వ్యయంతో నిర్మించనున్న మినీ గోదాం నిర్మాణానికి బుధవారం సింగిల్ విండో అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో రాంచంద్రయ్య, సునీల్‌కుమార్‌రావు, రాజేందర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకట్రాములు, కండెక్టర్ నారాయణగౌడ్, శివకుమార్, సత్యానారాయణగౌడ్, కృష్ణయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు గోటూర్ విద్యార్థులు

ధన్వాడ : జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వివిధ పోటీల్లో తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని గోటూర్ పాఠశాల హెచ్ఎం పురుషోత్తం, పీఈటీ శ్రీనివాస్‌గౌడ్‌లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వీరిని సర్పంచ్ బాలకిష్టమ్మ, ఎంపీటీసీ గౌని కల్పన, కొట్ల ప్రభాకర్, సుదర్శన్ రెడ్డి అభినందించారన్నారు.

దామరగిద్ద : స్థానిక జడ్పీహెచ్ ఎస్‌లో ఎస్సెస్సీ చదువుతున్న లింగానాయక్ ఈనెల 22న జిల్లా కేంద్రంలో నిర్వహించిన త్రోబాల్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పీడీ పరశురాం, పీఈటీ రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని వీరప్ప, లక్ష్మీబాయి అభినందించారన్నారు.

'నిరుద్యోగులను మోసం చేస్తున్న కేసీఆర్'

ధన్వాడ : సీఎం కేసీఆర్ నిరుద్యోగులను పట్టించుకోకుండా మోసం చేస్తున్నారని వైస్ ఎంపీపీ వంది రాంచంద్రయ్య ఆరోపించారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట పోలప్ప, రాఘవరెడ్డి, చింతన్ పువ్వు నర్సిములు, బాల్‌చందర్ ఉన్నారు.

'డిటెక్షన్ విధానాన్ని రద్దు చేయాలి'

నారాయణపేట : డిటెక్షన్ విధానం వల్ల పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతారని, వెంటనే ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నరహరి డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా నిర్వహించిన ఎస్ఎఫ్ఐ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిటెక్షన్ విధానాన్ని రద్దు చేయకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో వెంకటేష్, బాల్‌రాజ్, విక్రం, మోజేష్, నరేష్ తదితరులున్నారు.

'ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోండి'


నారాయణపేట రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో 8 నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులు ఉపకార వేతనాల కోసం ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ రాములు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలకు తమను సంప్రదించాలన్నారు.

ప్రాజెక్టుల నిర్మాణం కేసీఆర్ ఘనతే : టీఆర్ఎస్

నారాయణపేట రూరల్ : తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వేగంగా ప్రాజెక్టులు నిర్మించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేపూరి రాములు అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ప్రాజెక్టులు నిర్వీర్యమై పోయాయన్నారు. వాటన్నింటినీ పూర్తిచేసి లక్షల ఎకరాలకు సాగునీరందించే చర్యలు టీఆర్ఎస్ సర్కారు చేపట్టిందన్నారు.

ముగిసిన రఘుప్రేమతీర్థుల ఆరాధనోత్సవాలు

నారాయణపేట రూరల్ : మండలంలోని కోటకొండ శివారులో వెలసిన నర్సాచల వెంకటేశ్వరస్వామి దేవాలయంలో రెండ్రోజులుగా నిర్వహిస్తున్న రఘుప్రేమతీర్థుల ఆరాధనోత్సవాలు బుధవారం ఉత్తరారాధనతో ముగిశాయి. ఈ సందర్భంగా స్వామివారికి నిర్మాల్యం, అభిషేకం, పుష్పాలంకరణ, మహానైవేద్యం, మహా మంగళహారతిలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఇట్టిగి కృష్ణమూర్తాచారి, జనార్దన్‌రావు, సీతారామారావు, పద్మనాభారావు, శ్రీపాద్, భీంసేన్, శ్రీనివాస్, గోవిందరావు, ప్రభంజన్‌రావు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

టీఎస్‌పీఎస్సీ చైర్మన్ దిష్టిబొమ్మ దహనం



చక్రపాణి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

నారాయణపేట టౌన్ : నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్నారని ఆరోపిస్తూ టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంట చక్రపాణి దిష్టిబొమ్మను ఏబీవీపీ నాయకులు స్థానిక సత్యనారాయణ చౌరస్తాలో దహనం చేశారు. అనంతరం ఆ సంఘం జిల్లా కన్వీనర్ శ్రీధర్ మాట్లాడుతూ జూన్ 18న గురుకులాల పీటీ మేయిన్స్ పరీక్షలు నిర్వహించి నెల రోజులు తర్వాత తాము ఇచ్చిన ప్రశ్నపత్రం సరిగ్గా లేదని పరీక్షను రద్దు చేయడం టీఎస్‌పీఎస్సీ అధికారుల నిర్లక్ష్యమేనన్నారు. టీఎస్‌పీఎస్సీ అధికారులు నిర్వహించిన ఏ ఒక్క పరీక్ష కూడా సక్రమంగా నిర్వహించలేదన్నారు. ఎంసెట్ పరీక్షల లీకేజీ, గ్రూప్-2లో అవకతవకలు, ఎన్నో పరీక్షలు నిర్వహించి నేటికీ ఫలితాలు వెల్లడించ లేదన్నారు. మళ్లీ ఇప్పుడు గురుకులాల పరీక్ష వాయిదా వేసి నిరుద్యోగ జీవితాలతో చెలగాటమాడుతున్న అవినీతి చైర్మన్ ఘంట చక్రపాణిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సర్వీస్ పబ్లిక్ కమిషన్ టైంపాస్‌గా మారిందని విమర్శించారు. కార్యక్రమంలో అంజి, భరత్, పవన్, బసంత్ రెడ్డి అనిల్, నవీన్, అనూష ఉన్నారు.

'అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి'



సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ కృష్ణాదిత్య

నారాయణపేట రూరల్ : ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న పరికాలను సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ కృష్ణాదిత్య, డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. బుధవారం స్థానిక సిటిజన్స్ క్లబ్‌లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు పరికాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. దివ్యాంగులు ప్రభుత్వం ద్వారా అందజేసే పరికరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి 412 మంది హాజరు కాగా, 158 మందిని గుర్తించారు. అదేవిధంగా 18 నుంచి 35 ఏళ్ల లోపు దివ్యాంగులకు జాబ్‌మేళా నిర్వహించారు. కార్యక్రమంలో వికలాంగుల శాఖ పీడీ గోవిందరాజులు, సూపరిడెంట్ ప్రసాద్, ఐకేపీ ఏపీ అరుణమ్మ, ఆయా మండలాల సీసీలు, ఆర్ఐ రాఘవేందర్‌రెడ్డి, వీఆర్వోలు జనార్దన్, అనంత్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ పద్మలత తదితరులు పాల్గొన్నారు.

28 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

నారాయణపేట టౌన్ : పట్టణంలోని పాతగంజ్‌లో అక్రమంగా తరలిస్తున్న 28 బస్తాల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో బుధవారం పట్టుకున్నారు. దీనికి బాధ్యులైన నర్సింహా, నారాయణలపై కేసు నమోదు చేశామని, బియ్యాన్ని సివిల్ సప్లై గోదానికి తరలించి వాహనాన్ని పీఎస్‌లో అప్పగించామని ఓఎస్‌డీ తెలిపారు. స్థానిక వీఆర్వో జనార్దన్ పంచనామా నిర్వహించారు.

బస్సు ఏర్పాటుపై సంబురాలు

దామరగిద్ద : పేట నుంచి మండలంలోని మల్‌రెడ్డిపల్లి గ్రామానికి బుధవారం నుంచి ఆర్టీసీ అధికారులు బస్సు ఏర్పాటు చేయడంపై ఆ గ్రామస్థులు సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వీరమ్మ, శివకుమార్, బాల్‌రాజ్, అశోక్, కతాల్ హుస్సేన్ తదితరులున్నారు.

బుక్ కీపర్ల మండల కమిటీ ఎన్నిక

దామరగిద్ద : ఐకేపీ బుక్ కీపర్ల మండల కమిటీని బుధవారం స్థానికంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నర్సిములు, కార్యదర్శిగా నరేష్, కోశాధికారిగా మహదేవ్, ఉపాధ్యక్షుడిగా చిన్నయ్య, సహాయ కార్యదర్శిగా తుల్జాబాయితో పాటు మరో ఆరుగురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రంజిత్, రాములు, లక్ష్మప్ప తదితరులున్నారు.

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె

దామరగిద్ద : తమ సమస్యల పరిష్కారం కోసం స్థానికంగా తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె బుధవారం ఎనిమిదో రోజుకు చేరింది. కార్యక్రమంలో సేవ్యానాయక్, రామునాయక్, నర్సిములు, మల్లికార్జున్, కిషన్ రావు ఉన్నారు.

'చేనేత వృత్తికి టీఆర్ఎస్ సర్కారు ద్రోహం'

నారాయణపేట : చేనేతను ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ఓ వైపు ప్రకటిస్తూనే మరోవైపు ద్రోహం చేస్తుందని ఆ సంఘం నాయకులు రాంచందర్ సాఖరే, జ్ఞాన్ దేవ్ గణప, కెంచె నారాయణ, వద్ది నారాయణ, హన్మంత్ రావులు బుధవారం ఓ సంయుక్త ప్రకటనలో ఆరోపించారు. ఇప్పటికైనా పేట చేనేత చీరలను కొనుగోలు చేస్తే కార్మికులకు ఉపాధి కల్పించిన వారవుతారన్నారు.

'హరితహార లక్ష్యాన్ని పూర్తిచేయాలి'

నారాయణపేట రూరల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహార లక్ష్యాన్ని పూర్తిచేయాలని ఎంపీడీఓ సి.వెంకటయ్య, ఏపీఓ స్వామిలు ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బందికి నిర్వహించిన సమీక్షలో వారు మాట్లాడారు. సమావేశంలో ఈజీఎస్ టీఏలు, ఈసీ, ఎఫ్ఏలు ఉన్నారు.

వినాయక మట్టి ప్రతిమల పంపిణీ

నారాయణపేట టౌన్ : చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 11గంటలకు స్థానిక సబ్ కలెక్టరేట్ ముందు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆ ఫౌండేషన్ సభ్యులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మట్టి విగ్రహాలు ప్రతిష్ఠించే సంఘాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

నారాయణపేట రూరల్ : సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిమూద్ డిమాండ్ చేశారు. మండలంలోని కోటకొండ, తిర్మలాపూర్, అభంగాపూర్, బండగొండ, అప్పిరెడ్డిపల్లి, అమ్మిరెడ్డిపల్లి, అప్పక్‌పల్లి గ్రామ పాఠశాలల్లో బుధవారం ఆ సంఘం సభ్యత్వ నమోదు చేయించారు. ఆయా కార్యక్రమాల్లో ఆ సంఘం నాయకులు రెడ్డెప్ప, బి.రామకృష్ణ, ప్రకాశ్‌వీర్, అశోక్ తదితరులున్నారు.

108లో ప్రసవం

నారాయణపేట : దామరగిద్ద మండలం అన్నాసాగర్ గ్రామానికి చెందిన కె.ఎల్లమ్మ బుధవారం 108లో మగ బిడ్డకు జన్మనిచ్చింది. గ్రామం నుంచి పేట ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలోనే ప్రసవించింది. వైద్య సేవలు అందించిన 108 సిబ్బంది సిబ్బంది రాజ్‌కుమార్, రవీలకు ఎల్లమ్మ బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

పూసల్‌పాడ్‌కు సబ్‌స్టేషన్ మంజూరు

మరికల్ : మండలంలోని పూసల్‌పాడ్‌కు రూ.1.66 కోట్లతో సబ్‌స్టేషన్ మంజూరైనట్లు పేట మార్కెట్ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పారు.

సినిమా గైడ్

నారాయణపేట

మనోహర్	జయ జానకీ నాయక
మహేశ్వరి	నక్షత్రం
బాబా 70 ఎంఎం	ఫిదా
బాబా 35 ఎంఎం	ఇదేం దెయ్యం

కూరగాయల ధరలు రూపాయల్లో..

టమాట	50	బెండకాయ	40
క్యాప్సికమ్	40	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	40	చిక్కుడు	60
పాలకూర	40	బీన్స్	60
క్యాబేజీ	40	క్యారెట్	70
వంకాయ	50	చౌళకాయ	40

'పేట'లో పసిడి ధరలు..

పది గ్రాముల బంగారం	రూ.30,100
కిలో వెండి	రూ.40,300

పేట మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	8008901066
తహసీల్దార్	9000101464
పోలీస్ ఎస్ఐ	9440900899
ఎక్సైజ్ ఎస్ఐ	9440564414
అగ్రికల్చర్ ఏఓ	7288894337
ట్రాన్స్‌కో ఏఈ	9440813468
ఇరిగేషన్ ఏఈ	7093604062
పంచాయతీరాజ్ ఏఈ	9642511224
విద్యాధికారి	9985637725
ఈజీఎస్ ఏపీఓ	7095504645
ఐకేపీ ఏపీఎం	8790990556
కోటకొండ పీహెచ్‌సీ డాక్టర్	8297084472
ఐసీడీఎస్ సీడీపీఓ	9491051733
వెటర్నరీ డాక్టర్	7702771497

ధన్వాడ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9000101469
ఎంపీడీఓ	8008901054
ఈఓపీఆర్డీ	8008366944
ఈజీఎస్ ఏపీఓ	7095503884
పంచాయతీ రాజ్ ఏఈ	9441278959
పశు వైద్యాధికారి	9676135476
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660182
ట్రాన్స్‌కో ఏఈ	9440813466
ఎంఈఓ	9885583716
ఏపీఎం	8790990519
వైద్యాధికారి	9966699774

హలో.. Hello Andhrajyothy ఆంధ్రజ్యోతి

మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

నారాయణపేట టౌన్	94408 35607
నారాయణపేట రూరల్	94408 73284
ధన్వాడ	77025 07787
మరికల్	90526 54483
దామరగిద్ద	90001 84665
కోయిలకొండ	94415 43689
కోయిలకొండ రూరల్	76739 77690

బాల్యం.. కుంగుబాటు

- తిరస్కృతిని తట్టుకోలేక ఆత్మహత్యల వైపు పిల్లలు
- తల్లిదండ్రుల అతిగారాబమూ ఓ కారణం
- వారి దగ్గర మరణాల గురించి మాట్లాడొద్దు
- కుటుంబ తగాదాలు తెలియకుండా జాగ్రత్తపడాలి
- టెక్నాలజీ పెరుగుతున్నకొద్దీ మారుతున్న మనస్తత్వాలు
- చిన్న కారణాలకే ప్రాణాలు గాల్లోకి..



పిల్లల పెంపకంపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని ప్రతిఒక్క తల్లిదండ్రులు అంటుంటారు కానీ ఎంతమంది నిజంగా శ్రద్ధ తీసుకుంటారంటే ప్రామాణికంగా చెప్పలేని పరిస్థితి. ప్రతిరోజూ కుటుంబంలో ఉండే ఆర్థిక పరిస్థితులతో పాటు అన్ని రకాల సమస్యలతో వారి పెంపకం పట్ల జాగ్రత్తలు తీసుకోవడం మరచిపోతారు. సమాజంలో ఏదైనా అనుకోని సంఘటన జరిగితే తప్ప కడుపులో పుట్టిన బిడ్డల గురించి ఆలోచించడం మరచిపోతున్నారు కన్నవారు. ఒక వస్తువు తీసుకునేందుకు మనం ఎన్నిసార్లు ఆలోచిస్తామో పిల్లల సంరక్షణ, పర్యవేక్షణపై ప్రతినిత్యం శ్రద్ధ తీసుకోవాలనే విషయాలను మరచిపోతున్నారనే విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలి. ఆ దిశగా అడుగులు వేస్తే క్షణికావేశంలో పిల్లలు ఆత్మహత్యలు చేసుకునే సంఘటనలు కనుమరుగు అవుతాయనే విషయాన్ని గుర్తించాలి. పిల్లలు కూడా తల్లిదండ్రుల కష్టాన్ని గమనిస్తుండాలి. వారి ఆర్థికస్థోమతను బట్టి కోర్కెలను వెల్లడించాలి.

● ఆంధ్రజ్యోతి, వనపర్తి







తిరస్కృతితో...

వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు జరిగిన విద్యార్థుల ఆత్మహత్యల్లో ఎక్కువ మంది డిగ్రీ లోపు వారే.. టీనేజీ వయసులో చెడు ప్రభావాలకు లోనుకావడం, ప్రేమ, చదువురావడం లేదనే బెంగ, తల్లిదండ్రులు తిడతారనే బాధతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. ఇక పాఠశాల స్థాయి విద్యార్థుల విషయానికి వస్తే తిరస్కృతిని ఎక్కువగా ఇష్టపడటం లేదు. ప్రస్తుతం టెక్నాలజీ తీవ్రంగా అభివృద్ధి చెందింది. 10వ తరగతిలోపే స్మార్ట్ ఫోన్ చేతిలో ఉండాలని ఎక్కువమంది భావిస్తున్నారు. తల్లిదండ్రులు అతిగారాబంతో అడిగినదల్లా చిన్నప్పటి నుంచి కొనిపెడుతున్నారు. ఈ గారాబం స్థాయిలో ఎంతమాత్రం తేడా వచ్చినా చిన్నారులు సహించడం లేదు. వాడు బైక్ కొన్నాడు.. నాకు కొనివ్వలేదు. వాడు కాన్వెంట్‌కు వెళ్తున్నాడు... నేను గవర్నమెంట్ స్కూల్‌కు పంపిస్తున్నాడు.. వాడి దగ్గర స్మార్ట్‌ఫోన్ ఉంది.. నా దగ్గర లేదు. వాడు కూలీకి పోయి డబ్బులు సంపాదిస్తూ రోజూ జల్సాలు చేస్తున్నాడు.. నేను మాత్రం స్కూల్‌కు రోజువెళ్లాలి.. జల్సాలు చేసే అవకాశమే లేదు." ఇలా చెడు విషయాల్లో ఎదుటి వ్యక్తులను కుంగుబాటులో ఉన్న చిన్నారులు పోటీగా తీసుకుంటున్నారు. ఇటీవల జిల్లాలోని శ్రీరంగాపూర్ మండలంలో జరిగిన మూడో తరగతి బాలుడి ఆత్మహత్య పలువురిని కలచివేసింది. ఇలాంటి దుష్పరిణామాల గురించి ప్రతీ ఒక్కరినీ ఆలోచింపచేస్తోంది.

తల్లిదండ్రులూ పిల్లల విషయంలో జాగ్రత్త

శిశువు నేలపై జన్మించినప్పటి నుంచి తెలియని విషయం కోసం అన్వేషణ ప్రారంభమవుతుంది. ఆ అన్వేషణలో చెడు అలవడే అవకాశాలు, మంచి అలవడే అవకాశాలు సమానంగా ఉంటాయి. చుట్టూ ఉన్న సామాజిక పరిస్థితులు, తల్లిదండ్రుల ప్రవర్తన తీరు, కుంటుంబ ఆర్థిక పరిస్థితులు స్నేహితులు, వారితో తిరిగే పరిసరాలు ఆ వ్యక్తి వ్యవహారశైలిని తెలియజేస్తాయి. నిత్యం ఇంట్లో గొడవలు జరుగుతుంటే ఆ చిన్నారి ప్రశాంతత కోల్పోయి, పాఠశాల నుంచి ఇంటికి రావడానికే ఇష్టపడరు. అదే సమయంలో చెడు స్నేహం అలవాటైతే అదుపుతప్పుతారు. అలాగే తల్లిదండ్రులు ఆత్మహత్యలు, హత్యలు (మరణం సంబంధిత విషయాలను) వారు దగ్గరలో ఉన్నప్పుడు అస్సలు చర్చించవద్దనేది పలువురు మానసిక వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

'సైకో'లజీ

సాధారణంగా పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్యవరకు బోధించే వారికి బీఈడీ, డీఈడీ కనీస అర్హతగా ఉంటోంది. అందులో బీఈడీలో ప్రధానంగా తత్వశాస్త్రం (సైకాలజీ) ఒక సబ్జెక్ట్. దాని ప్రకారం బోధనా వృత్తిలో కొనసాగే వారు ఖచ్చితంగా సైకాలజీని జోడిస్తూ రోజువారీగా విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించాలి. తరగతిలో మొదటిస్థానంలో ఉన్నవాడితో వెనుకబాటులో ఉన్న వ్యక్తిని పోల్చవద్దు. వారివారి తెలివితేటల ఆధారంగా ఉపాధ్యాయులే బోధనతీరును మార్చుకోవాల్సి ఉంటుంది. అదే బీఈడీలోని సైకాలజీ ఉపాధ్యాయులకు చెబుతోంది. టీచర్ చేతిలో విద్యార్థి దెబ్బలు తినడం వల్ల ఆత్మన్యూనతకు లోనై విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉంది.

బలవంతపు విద్యతో ఫలితం లేదు



బాల్యదశలో పిల్లలకు బలవంతపు విద్యను అందించడం ద్వారా ఫలితం ఉండదు. స్వేచ్ఛా వాతావరణంలో ఆటపాటలతో పిల్లలకు చదువు చెప్పించాల్సింది పోయి బడిలో గ్రేడింగ్‌ల పేరుతో, ఇంట్లో హోంవర్కుల పేరుతో పిల్లలకు బలవంతపు చదువు అందిస్తున్నారు. పిల్లలను బయభ్రాంతులకు గురి చేసి చదువు చెబితే పిల్లలు న్యూన్యతాభావానికి గురై మానసిక వికలాంగులుగా మారే ప్రమాదం ఉంది. విద్యా అనేది విజ్ఞానం కోసం కాని పరువు కోసం, సంపాదన కోసం కాదని పిల్లల తల్లిదండ్రులు, పాఠశాలలు గుర్తించాలి.

- ఎం.ఏకాంభరంగౌడ్, గుంతకోడూరు, తాడూర్ మండలం

పాఠశాలలు పోటీతత్వం విడాలి



విద్యా వ్యాపారంగా మారిన నేటి సమాజంలో ఫలితాలే లక్ష్యంగా ప్రవేటు పాఠశాలలు విద్యార్థులకు బలవంతపు చదువులు అందిస్తున్నారు. విద్యాహక్కు చట్టం నిబందనలను మరిచి ప్రవేటు పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు బలవంతపు చదువులు అందిస్తున్నారు. దీంతో విద్యార్థులు అభ్యాసన స్థాయికి మించి శ్రమిస్తున్నారు. ప్రవేటు పాఠశాలలు పోటితత్వం విడనాడి విద్యార్థులకు విశ్రాంతి వాతావరణంలో విద్యను అందించాలి.

- డి.శేఖర్‌చారి, నాగర్‌కర్నూల్

విద్యార్థులతో స్నేహభావంగా ఉండాలి

ఉపాధ్యాయులు విద్యార్థులతో స్నేహభావంతో కొనసాగాలి. విద్యార్థులను దండించడం, మందలించడం తగదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. విద్యాశాఖ చట్టాల ప్రకారం నడుచుకోవాలి. అయితే విద్యార్థులు కూడా ఉపాధ్యాయుడు బెదిరించారని, చిన్న , చిన్న విషయాలను పెద్దవి చేసి ఉపాధ్యాయులకు చెడ్డపేరు తేవొద్దు.

- కిష్టయ్య, యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి, మహబూబ్‌నగర్

డిప్రెషన్ ప్రధాన కారణం



చిన్నారుల నుంచి యువకుల వరకు ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రధాన కారణం డిప్రెషన్. అతడి కుంటుబం ఆర్థిక, సామాజిక పరిస్థితి, తల్లిదండ్రుల వ్యవహారశైలి పిల్లలపై ప్రభావం చూపెడుతోంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా ఎదుటి వ్యక్తులతో తమ పిల్లలను పోల్చవద్దు. దీనివల్ల డిప్రెషన్‌కు లోనై, క్రమంగా ఒంటరిగా గడుపుతూ చివరకు ఆత్మహత్యకు పాల్పడతారు.

- డాక్టర్. రమేష్‌బాబు, వైద్యనిపుణులు, వనపర్తి

తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలి...



విద్యార్థుల తల్లిదండ్రులు వారిపై శ్రద్ధ తీసుకోవాలి. ప్రధానంగా విద్యార్థులు పాఠశాలల్లో ఉన్నప్పుడే చదవడం గాని, రాయడం గాని చేస్తుంటారు. హోమ్‌వర్క్‌లాంటి పనులు, చదవడంలాంటివి ఇంటి దగ్గర విద్యార్థులు చేయకుండా టీవీ, సెల్‌ఫోన్‌లో ఆటలు ఆడటం చేస్తుంటారు. అలా కాకుండా తల్లిదండ్రులు వారిపై శ్రద్ధ పెట్టి వారు చదివేలా ప్రోత్సహించాలి.

- శ్రీనివాసులు, పీఆర్‌టీయూటీఎస్ ప్రధాన కార్యదర్శి, వనపర్తి

ఉపాధ్యాయులే విద్యార్థులను అర్థం చేసుకోవాలి



ఉపాధ్యాయులే విద్యార్థులను అర్థం చేసుకుని విద్యాబుద్ధులు నేర్పించాలి. ఎందుకంటే బాగా చదివే విద్యార్థి పట్ల ఒకలాగా, వెనుకబాటులో ఉన్న విద్యార్థుల పట్ల మరోలా వ్యవహరించకూడదు. మొదటిస్థానంలో ఉన్న వ్యక్తితో చివరిలో ఉన్న వ్యక్తిని పోల్చవద్దు. దీనివల్ల విద్యార్థులు ఇంటివద్ద కూడా చెప్పుకోలేని స్థితిలో మనోవేదనకు గురవుతారు.

- నరేషాచారి, పేరెంట్, వనపర్తి

భయ పెట్టకుండా చెప్పడం కష్టం



విద్యార్థుల క్రమశిక్షణ కోసం కొంత కఠినంగా వ్యవరించాలి. గతంలో టీచర్ల వద్ద తల్లిదండ్రులు వచ్చి మా పిల్లలకు చదవు వచ్చే వరకు కోట్టండి అనే చెప్పావారు. ఇప్పుడు చిన్న మాట విద్యార్థులను అన్న తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై గోడవలకు వస్తున్నారు. తల్లిదండ్రులే పిల్లలను చాలా సునితంగా పెంచుతున్నారు. దింతో పిల్లలకు చదవులు చెప్పలంటే ఇబ్బందిగా మారింది. క్లాస్‌లో ఉపాధ్యాయులు కఠినంగా లేకుంటే చదువుతో పాటు క్రమ శిక్షణ రావడం కష్టం

- రామ్‌ప్రసాద్, టీచర్ , కొల్లాపూర్

అవగాహన కల్పించాలి



పిల్లలకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలి. కొట్టి చదువు చెప్పడం కంటే విద్యార్థులకు భవిష్యత్తుపై, కేరియర్ ఇజంపై అవగాహన కల్పించాలి. పిల్లలను అవమానపర్చే విధంగా కాకుండా వారిలో సృజనాత్మకతను వెలకి తీసే విధంగా చూడాలి. పిల్లలను కొడితే భయం మాత్రమే వస్తుంది చదవు రాదు. పాఠశాలల్లో వ్యక్తిత్వ వికాస భోదనలకు కుడా ప్రాముఖ్యత ఇవ్వాలి.

- రామకృష్ణ, విద్యార్థి తండ్రి, కొల్లాపూర్





ఉపాధ్యాయులు కన్న బిడ్డల్లా చూసుకోవాలి..



ఉపాధ్యాయులు విద్యార్థులను అప్యాయతతో కన్నబిడ్డల్లా చూసుకుంటూ విద్యా బోధన గావించాలి. దీంతో గురువు లపై విద్యార్థులకు మరింత అభిమానం పెరిగి తరగతి గదిలో చెప్పింది శ్రద్ధగా చదువుకుంటారు. ఉపాధ్యాయులు విద్యార్థులను దండించడం మానుకోవాలి. విద్యార్థుల మనసును దోచుకునే విధంగా వ్యవహరించి ఆట పాటలతో బోధన సాగించాలి.

- జ్యోతి, విద్యార్థి తల్లి, కల్వకుర్తి

దండనను వ్యతిరేకిస్తున్నాం..



విద్యాహక్కు చట్టం ప్రకారం దండన నిషేధం. దానిని వ్యతిరేకిస్తున్నాం. ఉపాధ్యాయులు విద్యార్థులను దండించడం వల్ల విద్యార్థుల్లో డ్రాప్ అవుట్ పెరిగే అవకాశం ఉంది. విద్యార్థుల మానసికి స్థితి, సామాజిక పరిస్థితిని ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు గుర్తించి ప్రేమ, అప్యాయతతో వ్యవహరించాలి. విద్యార్థులతో అభినందపూర్వకంగా మసులుకుంటే చదువుకోవడానికి శ్రద్ధ వహిస్తారు. విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే.


- పులిజ్వాల పరుశరాములు, ఉపాధ్యాయులు, పోల్కంపల్లి

విద్యార్థుల మనస్సును తెలుసుకోవాలి



విద్యార్థుల మనస్సును తెలుసుకొని ఉపాధ్యాయులు మసులు కోవాలి. వారికి స్థాయిని బట్టి విద్యార్థులకు బోధన సాగించాలి. ఒత్తిడికి గురి చేయడం సరికాదు. వారి మనసుకు నచ్చిన విధంగా కృత్యాలను అందజేస్తూ బోధన సాగిస్తే స్వేచ్ఛా వాతావరణంలో వారికి చదువుపై ఆసక్తి పెరుగుతుంది.

- శ్రీనివాస్‌గౌడ్, పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అచ్చంపేట



దండన రద్దు చేశారు



విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రభుత్వం దండన రద్దు చేశారని విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు దండించకుండా వారికి ఆటపాటల ద్వారా విద్యా బోధన సాగించాలి. విద్యార్థులకు చదువు వస్తుందా రాదా అని గ్రూపులను తయారు చేసి రాని గ్రూపులను ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పిల్లల పట్ల తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలి.

- సుదర్శన్, ఉపాధ్యాయుడు, అచ్చంపేట

చదువు పేరుతో భయపెట్టవద్దు



చదువు పేరుతో విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసి వారిని ఇబ్బంది పెట్టవద్దు. వారికి నచ్చిన విధంగా బోధించేలా ఉంటే బాగుంటుంది. చదువంటే భయపడితే వారి హృదయాలలో తీవ్రంగా అయిష్టం పెరిగి పోయి చదువుకు దూరమైయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయి. సాధ్యమైనంత వరకు ప్రేమ పూర్వకంగా చెప్పాలి.

- బాల్‌రెడ్డి, పేరెంట్, అచ్చంపేట

విద్యార్థులపై ఒత్తిడి పెంచొద్దు



సమాజంలో ఉపాధ్యాయుడికి మంచి గుర్తింపు ఉంది. దాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థిని ఆకర్షించే విధంగా తరగతిలో వ్యవహరించాలి. మానసికంగా, సామాజికంగా విద్యార్థి మంచి విషయాలు తెలియజెప్పాలి. జీవితంలో గెలుపు ఓటములు సమానం వాటి రెండింటిని సమానంగా స్వీకరించాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించాలి. తల్లిదండ్రుల కంటే గురువులదే పాత్ర కీలకం. ఓటమి వెనుక గెలుపు ఉంటుందన్న విషయాన్ని తెలియజెప్పాలి. మార్కులు, ర్యాంకులే ముఖ్యం కాదు. చదువు జీవితంలో ఒక భాగమేనన్న విషయాన్ని కూడా ఉపాధ్యాయులే విద్యార్థులకు గుర్తు చేయాలి. విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపే బాధ్యత ఉపాధ్యాయులదే విద్యార్థులు పాఠశాలకు మా గురువు రాలేదు. మా గురువు చాలా మంచి గురువు అని నమస్కరించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి.

- లక్ష్మణ్, ప్రముఖ సైకాలజిస్టు, మహబూబ్‌నగర్

ఉపాధ్యాయులు సానుభూతి కలిగి ఉండాలి



ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల విద్యార్థి అవసరాన్ని, పరిస్థితిని గుర్తించ కలిగే సానుభూతి కలిగి ఉండాలి. విద్యార్థుకు ఉపాధ్యాయుడు అవగాహనతో కూడిన ఆధునిక పద్దతిలో అర్థమయ్యే విధంగా పాఠాలను బోధించాలి. తల్లిదండ్రులు ఉపాధ్యాయునితో సంబంధాలను పెంచుకోవాలి. విద్యార్థి పాఠశాల నుంచి రాగానే అతని అనుసరిస్తూ హోమ్‌వర్క్ వంటి విద్యార్థి పరిస్థితులను గమనిస్తూ ఉండాలి. ఇలాంటప్పుడు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ఎలాంటి భాదకరమైన సంఘటనలు చోటు చేసుకోవు.

- డా. వంగిపురం శ్రీనాథచారి, ప్రముఖ సైకాలజిస్టు, మహబూబ్‌నగర్

సూక్తి

సేవను మించిన ఆనందం లేదు సంతోషాన్ని మించిన సంపద లేదు

టంగ్ ట్విస్టర్స్

1. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
2. Chester Cheetah chews a chunk of cheep cheddar cheese.
3. Real rock wall, real rock wall, real rock wall
4. A gazillion gigantic grapes gushed gradually giving gophers gooey guts.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏ రోజు పని ఆ రోజే చేయడం ఉత్తముల లక్షణం. అర్థమైందా?

బంటు : అర్థమైంది టీచర్. రేపటి హోంవర్క్ రేపే చేయాలి. ఈ రోజు కాదు!

టీచర్ : !!!!!!!!

ఓటమే లేకుండా..

ఏ ఆటలోనైనా గెలుపు-ఓటములు తప్పవు. కానీ కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజయాలు సాధించడం మామూలు విషయం కాదు. పుణేకు చెందిన జూనియర్ గోల్ఫర్ ఆర్యమన్ సింగ్ అదే చేసి చూపించాడు . నాలుగేళ్లుగా విజయాలే సాధిస్తూ దూసుకుపోతున్నాడు. 'ఇండియన్ గోల్ఫ్ యూనియన్- వెస్ట్ జోన్' అందించే 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను వరుసగా మూడు సార్లు సాధించాడు. జోనల్ లెవల్‌లోనూ, జాతీయ స్థాయిలోనూ ఈ జూనియర్ గోల్ఫర్‌కు తిరుగులేదు. జూనియర్ గోల్ఫ్ చరిత్రలో 1,266 రోజులుగా ఓటమి ఎరుగని అజేయుడిగా నిలిచి సరికొత్త రికార్డు సాధించాడు.



ఆర్యమన్ సింగ్ వయసు పదేళ్లు. ప్రొఫెషనల్ ప్లేయర్‌గా గోల్ఫ్ ఆడటం మొదలెట్టి నాలుగేళ్లు అవుతోంది. జోనల్ లెవల్‌లో ఇంతవరకు ఆర్యమన్‌కు తిరుగులేదు. ఈ ఛోటా గోల్ఫర్ తన కెరీర్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడాచేజార్చుకోలేదు. 1,266 రోజులుగా తన విజయ యాత్ర కొనసాగిస్తూ జూనియర్ లెవల్ గోల్ఫ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు.

'నా నాలుగో ఏట నుంచి గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల పాటు గోల్ఫ్ సాధన చేశాను. ఆట గురించే ఎప్పుడూ ఆలోచించేవాడిని. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జరిగే ప్రతి గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేవాడిని. అహ్మదాబాద్‌లోని 'కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్సు'లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారిగా విజయం సాధించాను. ఆనాటి నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తూ వస్తున్నాను. మూడేళ్లుగా 'జస్టిన్ పార్కన్స్' నాకు కోచింగ్ ఇస్తున్నాడు. గోల్ఫ్ క్రీడలో పేరుగాంచిన మార్క్ రోయ్, డేవిడ్ స్టాక్టన్, విజయ్ దివెచ వంటి దిగ్గజాల దగ్గర ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. నేనింకా గోల్ఫ్ నేర్చుకునే దశలోనే ఉన్నాను. భవిష్యత్తులో ఈ క్రీడలో మరింత రాణించాలని అనుకుంటున్నాను. నాకు గోల్ఫ్‌తో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలంటే కూడా ఎంతో ఇష్టం. సమయం చిక్కితే అవి కూడా ఆడుతుంటాను. టీవీ చూస్తాను. స్కూల్‌వర్క్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఆటలు ఆడతాను'

- ఆర్యమన్



ఔనా!



ఉడుము ఊపిరి తీసుకోకుండా నీటిలో అరగంట పాటు ఉండగలదు.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?




58 శాతం మంది మహిళలు ప్రతిరోజూ నెయిల్ పాలిష్ వేసుకుంటారని ఓ అధ్యయనంలో తేలింది.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. KJOE ▸ ....
2. HAET ▸ ....
3. THBA ▸ ....
4. RSHU ▸ ....

చెప్పగలరా?

నాడిలో ఉన్నా కానీ కోడిలో లేను
జాలులో ఉన్నా కానీ జాన్‌లో లేను
గుడిలో ఉన్నా కానీ బడిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. JOKE 2. HATE/HEAT 3. BATH 4. RUSH

చెప్పగలరా? : నాలుగు

‘బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017’విజేత?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2017కి గాను ‘మాలతి చందూర్’ సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. కమ్యూనికేషన్ రంగంలో విశిష్ట సేవలందించినందుకు ‘మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017’కి ఎంపికైన ఇండో అమెరికన్?
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్జిమాసున్ (చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన ‘అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ’ నివేదికలో తొలిస్థానం పొందింది?
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. 2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. ‘బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017’ పురుషుల సింగల్స్ విజేత?
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్ (ఇండియా)
సి) లిన్ డాన్ (చైనా)
డి) జ్వొనిమిర్ దుర్కిన్ జాక్(క్రొయేషియా)

7. ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై ‘మూడ్ ఆఫ్ ద నేషన్’ పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్ధిపేట)
సి) నవిపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. 2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే ‘వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017’కి ఎంపికైనది?
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్ (మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్ (కేరళ)

14. 2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మందన(క్రికెట్)

15. ‘ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017’కి ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జే(చైనా)

16. ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని ‘సద్భావన దివస్’గా నిర్వహిస్తారు?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన ‘నావికా సాగర్ పరిక్రమ’ ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?
ఎ) ఐఎన్ఎస్‌వి తరిణి
బి) ఐఎన్ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్ఎస్‌వి తలాష్

18. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం ‘సాంస్కృతిక రథాన్ని’ ఎక్కడి నుంచి గ్రహించారు?
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. ‘నికోలాయ్ కుద్‌షెవ్’ ఇటీవల ఏ దేశం తరపున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సొహెల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మివిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. 2017కిగాను ‘స్పానిష్ సూపర్ కప్’ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రీమియర్ క్లబ్ డి) రివర్స్ ప్లెటో క్లబ్

23. 2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని ‘పోలియో రహిత దేశం’గా ప్రకటించింది?
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్

24. ‘అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018’కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేథోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. ఇటీవల విడుదలైన ‘ఇండియా ఎట్ 70; స్నాప్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్’ పుస్తక రచయిత?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషన్ దలాల్
సి) అమృతా వర్గీస్ డి) అరుంధతిరాయ్

29. మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ‘నమో యువ రోజ్‌గార్ కేంద్ర’ ప్రధాన ఉద్దేశం?
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. 2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. కేంద్రమంత్రి స్మృతి ఇరాని ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ ‘ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్’ ఏ రాష్ట్రానికి చెందింది?
ఎ) చత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. ‘ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సెల్’ 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్ .పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ్

34. ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. స్కూల్ టీచర్ల కోసం ‘మేఘశాల’ అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యాన

క్రీడా పురస్కారాలు

36. 2017కిగాను ‘రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున’ అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.థక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. 2017కిగాను ‘ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య’ అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపిచంద్

38. 2017కిగాను ‘రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న’కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝూరియ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. దేవేంద్రతోపాటు 2017కిగాను ‘ఖేల్‌రత్న’ పొందిన మరో క్రీడాకారుడు?
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. 2017కిగాను ‘ధ్యాన్‌చంద్’ అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. 2017కిగాను ‘ద్రోణాచార్య’ అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. 2017కిగాను ‘అర్జున’ అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజారా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి	19) ఎ	27) ఎ	35) సి
2) ఎ	8) డి	14) ఎ	20) సి	28) బి	36) బి
3) డి	9) బి	15) బి	21) డి	29) బి	37) డి
4) ఎ	10) ఎ	16) బి	22) ఎ	30) ఎ	38) సి
5) సి	11) ఎ	17) ఎ	23) సి	31) బి	39) బి
6) బి	12) ఎ	18) బి	24) బి	32) సి	40) ఎ
			25) డి	33) డి	41) డి
			26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బిసిపిఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బిసిపిఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్ ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్ ఆర్ 1), సీనియర్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

అర్హత: పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబిఏ/(పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్/ పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్‌ఎల్‌బి/ ఎల్‌ఎల్‌ఎం / బిటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ / ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్ / మెకానికల్/ ప్రొడక్షన్ / ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసిడబ్ల్యుఏఐ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.200

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: www.bcplonline.co.in

ఎన్‌బిసిసి

ఎన్‌బిసిసి ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 94

